


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 25-12-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 92 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# సీమను సస్యశ్యామలం చేస్తా



- తండ్రి ఆశయ సాధనకు కృషిచేస్తా
- మహా నేతకు ఘన నివాళి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ. 2 వేల కోట్లు ఖర్చు చేస్తాం
- కృష్ణా, గోదావరి జలాలు తరలిస్తాం
- ప్రాజెక్టులు నిండాలి.. రైతులు సుభిక్షంగా ఉండాలి
- గుంటూరు మీదుగా గోదావరి జలాలు..
- నేను వేసే ప్రతీ అడుగూ ప్రజలకోసమే
- రాయచోటిపై సీఎం జగన్ వరాల జల్లు

రాయచోటి : కృష్ణా, గోదావరి జలాలతో వెనుకబడిన రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని కడప జిల్లా రాయచోటి, చిత్తూరు జిల్లాకు తరలిస్తామని సీఎం తెలిపారు. కనీసం సాగు, తాగు నీరు కూడా అందుబాటులో లేని రాయచోటి ప్రాంత అభివ ృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

కడప జిల్లా రాయచోటి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. గత ప్రభుత్వాలు కడప జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశాయని విమర్శించారు. ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వైఎస్సార్ సీపీకి చెందిన ప్రజాప్రతినిధులు గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని నిధులు మంజూరు చేయమని అడిగితే.. పార్టీ మారాలని అన్నారని గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా తరువాయి 2లో..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం ఇడుపులపాయలో తన తండ్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిం చారు. వైఎస్సార్ ఘాట్‌పై పూలమాల ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రులు ఆదిమూలపు సురేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, వైఎస్ ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ గంగులా ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. అనంతరం జగన్ రాయచోటికి వెళ్లి జూనియర్ కళాశాల మైదానం సమీపంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నివాళులర్పించిన వారిలో జగన్ సతీమణి వైఎస్ భారతి, సోదరి వైఎస్ షర్మిల ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాలూ అభివృద్ధి చెందాలి

- వలసలు నివారించాలి
- వికేంద్రీకరణతో అభివృద్ధి సాధ్యం
- ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



తాడేపల్లిగూడెం: అభివ ృద్ధి వికేంద్రీకరణ (డెవలప్‌మెంట్ డీ సెంట్రలైజేషన్)పై ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలోని నిట్ స్నాతకోత్సవంలో వెంకయ్య మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగిపోతున్నాయని తరువాయి 2లో..

## అమరావతిలో ఉద్రిక్తతలు..

### భారీగా పోలీసుల మోహరింపు

### ఏడో రోజూ కొనసాగిన నిరసన పర్వం

### రైతుల అర్ధనగ్న ప్రదర్శన

అమరావతిః మూడు రాజధానుల ప్రకటనపై రైతుల నిరసనలు కొనసాగుతున్నాయి. ఏడో రోజు ఈ ఆందోళనల్ని మరింత ఉధ ృతం చేశారు. రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో నిరసనలు చేస్తుండగా.. వీరికి రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. మందడంలో రైతుల అర్ధనగ్న ప్రదర్శన చేశారు. చొక్కాలు తీసి రహదారిపై తరువాయి 2లో..

## ఢిల్లీలో మరో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఢిల్లీ నరేలా ఇండస్ట్రియల్ ప్రాంతంలోని రెండు ఫ్యాక్టరీల్లో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ రెండు ఫ్యాక్టరీల్లో మంటలు ఎగిసిపడుతున్నాయి. రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. 22 ఫైరింజన్లు సంఘటనా స్థలంలో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నాయి.







## బాబు మాయలో పడొద్దు

### అమరావతి రైతులకు వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సలహా



అమరావతిః మూడు రాజధానులు, జీఎన్ రావు కమిటీ నివేదికతో అమరావతిలో రైతులు భగ్గుమన్నారు. వారం రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు.. మూడు రాజధానుల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని.. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రైతులకు మద్దతుగా అమరావతిలో పర్యటించారు. వారి పోరాటానికి తన సంఘీభావాన్ని తెలియజేశారు. రైతుల ఆందోళనలు, బాబు రాజధాని పర్యటనలపై విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో స్పందించారు. రైతులకు ఓ సలహా ఇచ్చారు. చంద్రబాబును తుళ్లూరు రైతులను ఇంకోసారి నమ్మితే అంతకంటే అమాయకత్వం ఉండదన్నారు విజయసాయిరెడ్డి. తన బంధు వర్గాల రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ఒకసారి వారిని ఫణంగా పెట్టారని.. మళ్లీ వారినే అడ్డం పెట్టుకుని డ్రామాలు ఆడిస్తున్నారని మండిపడ్డారు. ఎవరికీ అన్యాయం జరగదు.. బాబును దూరం పెడితే అన్నీ పరిష్కారం అవుతాయి అంటున్నారు. ఇటు రాజధాని మౌలిక సదుపాయాల పేరుతో రూ.1.09 లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి తన బంధువులు, బినామీల భూముల ధరలు పెంచాలని చంద్రబాబు స్కెచ్ వేశారని వైఎస్సార్‌సీపీ ఎంపీ ఆరోపించారు. అలా జరిగి ఉంటే తరువాయి 2లో..

## వికేంద్రీకరణ వల్లే అభివృద్ధి సాధ్యం

### విశాఖ వాసిగా నేను స్వాగతిస్తున్నా

### టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: విశాఖపట్నంలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటును స్వాగతిస్తున్నామని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. విశాఖ వాసిగా సీఎం వైఎస్ జగన్ ప్రకటనపై తాను స్పందిస్తున్నానని, ఇది మంచి ఆలోచన కావడంతో హర్షం వ్యక్తం చేశానని తెలిపారు. ఈ విషయంలో పార్టీ వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నా.. విశాఖ వాసిగానే తన స్పందన తెలియ జేస్తున్నానని చెప్పుకొచ్చారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న నగరం విశాఖపట్నం అని ఆయన పేర్కొన్నారు. విశాఖ నగరం సిటీ ఆఫ్ డెస్టినీ అని అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. జీఎన్ రావు కమిటీ సిఫారసులవల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. అభివ ృద్ధి వికేంద్రీకరణ ద్వారానే అన్ని ప్రాంతాల్లో సమాన అభివ ృద్ధి జరుగుతుందని తెలిపారు. విశాఖను పరిపాలనపరమైన రాజధానిని చేస్తే మరెంతో అభివ ృద్ధి సాధ్యమవుతుందన్నారు. విశాఖలో ఇప్పటికే వివిధ రాష్ట్రాల ప్రజలు నివాసముంటున్నారని, ఇది తరువాయి 2లో..

## మూడు రాజధానుల నిర్ణయంపై మోదీకి రైతుల విన్నపం

అమరావతిః ప్రధాని నరేంద్ర మోదీకి లేఖలు రాసిన అమరావతి రైతులు. రాజధాని విషయంలో అన్యాయం జరిగిందని.. అమరావతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయం, జీఎన్ రావు కమిటీ నివేదికపై అమరావతి భగ్గుమంటోంది. వారం రోజులుగా రైతులు, మహిళలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. దీక్షలు, ధర్నాలు, రాస్తారోకో, వంటా-వార్పులతో అమరావతి ప్రాంతాన్ని హోరెత్తిస్తున్నారు. రోజుకో రూపంలో తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో రైతులు తమ సమస్యను ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం ద ృష్టికి తీసుకెళ్లాలని భావించారు. అమరావతి రైతులు ప్రధాని మోదీకి లేఖలు రాశారు. రాజధాని విషయంలో అన్యాయం జరిగిందని.. అమరావతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్రం, ప్రధాని జోక్యం చేసుకోవాలని కోరారు.

రాజధాని కోసం తాము భూములు ఇచ్చామని.. రాష్ట్రంలో తాజా పరిణామాలను లేఖలో ప్రస్తావించారు. అంతేకాదు గతంలో ప్రధాని మోదీ చేతులమీదగా రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రం, ప్రధాని స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. అమరావతి రైతులు మూడు పేజీలతో ఈ లేఖల్ని పంపించారు. రైతులు తమ ఆధార్ జిరాక్స్‌లను లేఖకు జోడించి ప్రధాని కార్యాలయం అడ్రస్‌కు స్పీడ్ పోస్ట్ ద్వారా లేఖల్ని పంపించారు. పెద్ద సంఖ్యలో లేఖలను రైతులు ప్రధాని కార్యాలయానికి స్పీడ్ పోస్ట్ చేశారు. మరి ఈ లేఖలపై కేంద్రం ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.



# ప్రజలకు అందుబాటులో సేవలు ఉంచడమే లక్ష్యం

- మెట్టపాలెం, గురందొరపాలెం చెట్టుపల్లిలో సచివాలయ శంకుస్థాపనలు - ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పలు సంక్షేమ పథకాల్లో తలమునకలు



నర్సీపట్నం : ప్రజలకు అందుబాటులో సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు .మండలంలోని మెట్ట పాలెంలో, గురందొరపాలెం లో చెట్టుపల్లి గ్రామాల్లో సచివాలయ భవనాలకు శంకుస్థాపన చేశారు. నూతన అంగన్వాడి భవనాన్ని మెట్టపాలెంలో ప్రారంభం చేశారు. గురందొరపాలెం లో అంగన్వాడి చిన్నారులకు యూనిఫాం పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ ప్రసాదు, ఐసిడిఎస్ సిడిపిఓ జి.వి.రమణి, హౌసింగ్ ఏఈ జికెయస్ నాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.రామలక్ష్మి, విజయ కుమారి, ఇ ఐకేపీ అధికారులు జగన్, శ్రీరామ్, ఉపాధి హామీ అధికారులతోపాటు ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వేములపూడి పంచాయతీ కార్యదర్శి దేవాడ సంజీవరావు తో పాటు మండల రూరల్ పార్టీ అధ్యక్షులు సుర్ల సత్య నారాయణ, మాజీ మున్సిపల్ వైస్చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, బోళెం నరసింహమూర్తి, మాజీ కౌన్సిలర్ వికాస్ సతీషు, గురందొరపాలెం మాజీ సర్పంచ్ చినబాబు, మెట్టపాలెం నాయకులు పైలా తాతాజీ, నర్సీపట్నం నుండి గొలుసు నరసింహమూర్తి, చెట్టు పల్లి లో పార్టీ నాయకులు అధికారి బల రామమూర్తి, నానాజీ, పంచాయతీ కార్యదర్శి రమణ అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.



# శ్రీ సాయి సరిగమప క్రిస్మస్ సంబరాలు



మద్దిలపాలెం : శ్రీ శ్రీ సాయి సరిగమప దైవాలయం కార్య క్రమాలలో భాగంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ అంగన్వాడీ కేంద్రం మద్దిలపాలెం3 లొ సుమారు 15 మంది విధ్యార్థులకు పలకలు...నోట్ బుక్స్...పలక పుల్లలు... బిస్కెట్లు...చాక్లెట్స్ని పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంనకు సహాయ సహకారాలను అందించినా సభ్యులకు .హ ృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూ...మీ హర్ష

**కేఆర్ఏం కాలనీ 2లో....** : శ్రీ శ్రీ సాయి సరిగమప దైవాలయం కార్యక్రమాలలో భాగంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ అంగన్వాడీ కేంద్రంలో కే ఆర్ ఏం కాలనీ 2లో సుమారు 15 మంది విధ్యార్థులకు పలకలు...నోట్ బుక్స్...పలక పుల్లలు... బిస్కెట్లు...చాక్లెట్స్ని పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంనకు సహాయ సహకారాలను అందించినా సభ్యులకు .హ ృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూ...మీ హర్ష

**మద్దిలపాలెం 2లో.....** : శ్రీ శ్రీ సాయి సరిగమప దైవాలయం కార్యక్రమాలలో భాగంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ అంగన్వాడీ కేంద్రం మద్దిలపాలెం2 లొ సుమారు 20 మంది విధ్యార్థులకు పలకలు...నోట్ బుక్స్...పలక పుల్లలు... బిస్కెట్లు.. .చాక్లెట్స్ని .లేస్ పాకెట్స్ పంపీణీ చేయడం జరిగింది కార్యక్రమంనకు సహాయ సహకారాలను అందించినా సభ్యులకు .హ ృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూ... ...మీ హర్ష

# ఢిల్లీ లో వీరుమామ కి సేవ పురస్కార్ అవార్డు



విశాఖపట్నం :జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఐ స్టాండ్ ఫర్ ది నేషన్ మరియు ఆసరా ఆధ్వర్యంలో సేవ పురస్కార్ అవార్డు ప్రదానోత్సవం ఢిల్లీ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మన విశాఖ నుంచి ఈవెంట్స్ మరియు సేవ రంగంలో ఎంతో ప్రతిష్ట గాంచిన వీరుమామ కు సేవ పురస్కార్ అవార్డు ప్రదానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరోగ్యం మరియు కుటుంబ శ్రేయస్సు శాఖముత్యాలు డాక్టర్ హర్ష వర్ధన్ , ఢిల్లీ లోక్ సభ ఎం పి మనోజ్ తివారి ఇండోర్ లోక్ సభ ఎం పి శంకర్ లల్వాని , సమస్తిపూర్ లోక్ సభ ఎం పి ప్రిన్స్ రాజ్ పాశ్వాన్ , రాజ్యసభ ఎం పి డాక్టర్ అనిల్ అగర్వాల్ , బీజేపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి సతీష్ ఉపాధ్యాయ్

దీపక్ తన్వార్ వాల్మీకి , చీఫ్ ప్యాట్రన్ హబీబ్ సుల్తాన్ అలీ గారు మరియు రతన్ రాజు గారు పాల్గొన్నారు.

## ఇబాకో కొత్త ఫ్లేవర్ల ఐస్క్రీమ్ కేక్‌లు

విశాఖపట్నం: ఈ పండగ ఉత్సవాలను మరింత సందడిగా చేసుకోవడానికి రెండు కొత్త ఫ్లేవర్స్‌తో ఇబాకో మీ ముందుకు వచ్చింది. నోరూరించే రెండు కొత్త ఫ్లేవర్స్ ఐస్క్రీమ్ కేకులను ఇబాకో ఇప్పుడు అన్ని అవుట్‌లెట్లలో అందుబాటులో ఉంచింది. ఈ రెండు ఫ్లేవర్స్ ఐస్క్రీమ్ కేకులు తినాలనుకునే వారిని విశేషంగా ఆకట్టుకుంటుంది. అందులో నిజమైన చాక్లెట్ రుచిని ఆస్వాదించాలనుకునే వారికి డార్క్ చాక్లెట్ ఎంతో మజాని ఇస్తుంది. ఐస్క్రీం లేయర్స్, చాక్లెట్ షేవింగ్, పిండి చేసిన బాదంపప్పులతో ఉన్న రుచి ఎంతో ఆనందాన్నిస్తోంది.

## ముస్లింలు అప్రమత్తంగా ఉండాలి

లక్నో : పౌరసత్వ సవరణ చట్టం, ఎన్నార్సీలపై ముస్లిం సమాజంలో నెలకొన్న భయాన్ని, ఆందోళనను తొలగించాలని బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ చట్టాలపై వారికి అవగాహన కల్పించి పూర్తిగా సంత ృప్తిపరచాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆందోళనల ముసుగులో రాజకీయ స్వలాభం కోసం ప్రయత్నిస్తున్న పార్టీల పట్ల ముస్లింలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముస్లింలు అణచివేతకు, రాజకీయ దోపిడీకి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు.

## గ్రహణం సందర్భంగా అమ్మవారి ఆలయం మూసివేత



విశాఖపట్నం . తేది 27-11-2019 నుండి 26-12-2019 వరకు జరుగు మార్గశిరమాస ఉత్సవములు- ఆఖరి లక్ష్మీవారం సూర్యగ్రహణం - గుడి మూసివేయు సమయం గూర్చి ఆలయ వర్గాలు ఈ క్రింది విధంగా పేర్కొంటున్నాయి.

నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాసోత్సవములు తేది 27-11-2019 నుండి 26-12-2019వరకు నిర్వహింపబడునున్నవి. శ్రీ అమ్మవారి మార్గశిర మాసోత్సవ ములలో ఆఖరి లక్ష్మీవారమగు తేది: 26-12-2019న సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించుచున్నందున తేది: 25-12-2019 బుధవారం రాత్రి 10.00 గం..ల నుండి శ్రీ అమ్మవారి గుడి మూసివేసి మరుసటి రోజు అనగా తేది. 26-12-2019 లక్ష్మీవారం సంప్రోక్షం అనంతరం పంచామృతాభిషేకం, సహస్ర ఘటాభిషేఖం నిర్వహించిన తదుపరి సాయంత్రం 7.00 గం..టల నుండి శ్రీ అమ్మవారి దర్శనములు కల్పించబడును. కావున పై విషయమును భక్తులు గమనించి సహకరించవలసినదిగా కోరడమైనది.

మొదటి పేజీ తరువాయి

## సీమను సస్యశ్యామలం చేస్తా

ఇచ్చిన మాటకు కట్టుబడి రాయచోటిని అభివ ృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు. ఆరునెలలు కూడా కాకముందే రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. 'తాగు, సాగు నీటి కోసం అల్లాడుతున్న నియోజకవర్గం రాయచోటి. రాయలసీమలో ఈ నియోజకవర్గం అత్యంత వెనుకబడి ఉంది. దివంగత నేత వైఎస్సార్‌ను అత్యంత అభిమానించే ప్రాంత కూడా రాయచోటి. గతంలో కనీసం నీరు లేకపోవడంతో వైఎస్సార్ వెలగల్ల రిజర్వా యర్ నిర్మించారు. ఈ ప్రాంతానికి రింగు రోడ్డు కూడా నిర్మించారు. ఆయన మరణం తరువాత అభివ ృద్ధి కుంటుపడింది. గత పదేళ్లలో జరిగింది శూన్యం. మీ క ృషి ఫలితంగా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా అభివ ృద్ధి ఫలాలు అందిస్తాం. నీటి కొరతను తీర్చేందుకు కాలేటివాగు రిజర్వాయర్ సామర్థ్యంను 1.2 టీఎంసీలకు పెంచుతాం. అక్కడి నుంచి నీటిని లక్కిరెడ్డి పల్లి, రామపురం మండలాలకు తరలిస్తాం. క ృష్ణా నీటితో రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం అవుతుంది. రాయచోటితో పాటు చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలు కూడా లబ్ధిపొందుతాయి. దీని కోసం 12వేల కోట్ల ఖర్చు చేస్తాం.

**సీఎం జగన్ వేసే ప్రతీ అడుగు ప్రజలకోసమే**

రాయచోటిలో తాగునీరు, కాలువలు, డ్రైనేజికి రూ. 300 కోట్లు ఖర్చు చేస్తున్నాం. స్థానికంగా ఉన్న 50 పడకల హాస్పిటల్‌ను 100 పడకలుగా మారుస్తాం. దీని కోసం రూ.23 కోట్లు కేటాయిస్తాం. గ్రామవార్డు, సచివాలయాల అభివ ృద్ధికి రూ.11 కోట్లు, సీసీరోడ్లకు రూ.11.55 కోట్లు. జిల్లాలో పోలీస్ కార్యాలయంకు రూ. 20 కోట్లు, డీఎస్పీ, పోలీస్ ఆఫీసులు నిర్మిస్తాం. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం.. రాయచోటి వక్ఫ్ బోర్డుకి సంబంధించి వివాదంగా ఉన్న నాలుగు ఎకరాల భూమిని ముస్లింలకు కేటాయిస్తాం.' అని అన్నారు.

**గుంటూరు మీదుగా గోదావరి జలాలు..**

శ్రీశైలంలో వరదలు వచ్చినవి. 800 టీఎంసీలు నీరు సముద్రంలో కలిశాయి. అయినా కూడా రాయలసీమ ప్రాజెక్టుల నిండలేదు. గండికోట సామర్థ్యం 23 టీఎంసీలు.. కేవలం 12 టీఎంసీలు మాత్రమే నింపగలిగాం. చిత్రావతి 10 టీఎంసీలకు కేవలం ఆరు టీఎంసీలు, బ్రహ్మంసాగర్ 17 టీఎంసీలకు కేవలం 8 మాత్రమే నింపగలిగాం. దానికి కారణం కాలువలు సరిగ్గాలేకపోవడం. వెడల్పు చేయకపోవడం. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. గత ప్రభుత్వం వీటిని పట్టించుకుని ఉండి ఉంటే నిండుకుండల్లా కనిపించేవి. ప్రకాశం, నెల్లూరు జిల్లాల దశ, దిశ మారేవి. పోతిరెడ్డి పాడు, తెలుగుగంగా, సీసీ కేనాల్, గాలేరు నగరి స ృజల శ్రవంతి సామర్థ్యం పెంచుతాం. గోదావరి జలాలను గుంటూరు మీదుగా రాయలసీమకు తీసుకువచ్చే ప్రణాళిలకు తయారుచేస్తున్నాం. దీని కోసం 63 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తాం' అని అన్నారు.

## గ్రామీణ ప్రాంతాలూ అభివృద్ధి చెందాలి

ఆవేదన చెందారు. విద్య, వైద్య, ఉపాధి అవకాశాల కారణంగానే ఎక్కువ మంది పట్టణ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నివాలరించాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. అభివ ృద్ధి కేవలం జిల్లా ప్రాంతాలకే పరిమితం కాకూడదని.. గ్రామీణ ప్రాంతాలు కూడా సమానంగా అభివ ృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. అభివ ృద్ధి వికేంద్రీకరణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే తాడేపల్లి గూడెంలో నిట్ సంస్థను నెలకొల్పినట్లు ఉప రాష్ట్రపతి వెల్లడించారు. నిట్‌ను తూర్పు గోదావరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చెందాలన్న ఉద్దేశంతోనే తాడేపల్లి గూడెంలో నిట్ ఏర్పాటు చేసినట్లు వెంకయ్య చెప్పారు.

అయితే అభివ ృద్ధి వికేంద్రీకరణ జరగాలన్న వెంకయ్య.. ఇప్పుడు ఏపీలో జరుగుతున్న మూడు రాజధానుల వ్యవహారంతో సంబంధం లేదని స్పష్టం చేశారు. అది అడ్మినిస్ట్రేటివ్ నిర్ణయమని.. రాజధాని ఎక్కడ ఉండాలనే విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. . డెవలప్‌మెంట్ డీ సెంట్రలైజేషన్ ద్వారా అన్ని ప్రాంతాలను సమానంగా అభివ ృద్ధి చేసి వలసలను నివారించాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## అమరావతిలో ఉద్రిక్తతలు

బైఠాయించి నిరసన తెలిపారు. మందడం రోడ్డుపై అడ్డంగా టెంట్ వేయడంతో సచివాలయానికి రాకపోకలు నిలిచాయి. ఇటు మంగళగిరి మండలం నిడమర్రులో రైతుల ధర్నాకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. రాజధానిని అమరావతిలోనే కొనసాగించాలన్నారు. ఇటు క ృష్ణాయపాలెం, వెలగపూడి, మందడంలో రైతులు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మరోవైపు తుళ్లూరులో మరోసారి ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. రైతులు నిరసన తెలిపేందుకు టెంటు వేసే ప్రయత్నం చేశారు.

టెంట్ వేస్తుండగా రైతుల్ని పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. అమరావతి ప్రాంతం మాత్రమే కాదు.. క ృష్ణా, గుంటూరు జిల్లాల్లో నిరసనలు జరుగుతున్నాయి.

లాయర్లు చలో హైకోర్టుకు పిలుపునిచ్చారు. ఇటు సచివాలయానికి వెళ్లే మార్గంలో రైతులు బైఠాయించేందుకు ప్రయత్నించారు. దీంతో ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు భారీగా మోహరించారు. సచివాలయం వైపు వెళ్లేవారి ఐడీ కార్డును పరిశీలిస్తున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి, వివరాలు నమోదు చేస్తున్నారు.

అమరావతి ప్రాంతంలో రైతుల నిరసనలు, ధర్నాలతో హొరెత్తడంతో పోలీసులు ముందుగానే అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో బలగాలను మోహరించారు. రైతులు ఆందోళనలు చేపట్టే ప్రాంతంలో పోలీసులతో నిఘా పెంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఇటు రాజధాని రైతులు బీజేపీ అధ్యక్షుడు కన్నాను కలిసి తమ సమస్యల్ని విన్నవించారు. తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ఉపరాష్ట్రపతి వెంకయ్యలను కూడా కలవనున్నారు. అలాగే మంగళవారం రాత్రి మంగళగిరిలో కాగడాలతో నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు.

## వికేంద్రీకరణ వల్లే అభివృద్ధి సాధ్యం

చాలా ప్రశాంతమైన నగరమని తెలిపారు. రాజధానికి అన్ని విధాల అనువైన నగరం విశాఖ అని, పరిపాలనా రాజధాని ఏర్పాటు నేపథ్యంలో విశాఖలో మౌలిక సదుపాయాలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమరావతి రైతులకి తగిన న్యాయం చేయాలని కోరారు.

## బాబు మాయలో పడొద్దు

వాటి విలువ 6-7 లక్షల కోట్లకు చేరేదని.. వికేంద్రీకరణతో ప్లాన్లన్నీ బెడిసికొట్టాయని సామూహిక శోకాలు పెడుతున్నారన్నారు.

# ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు స్థలం గుర్తించండి



విశాఖ సిటీః రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి దశలవారీగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు భవనాలను సమకూర్చనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సహాని తెలిపారు. మంగళవారం నాడు ఆమె సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్లకు భూకేటాయింపుపై, శానిటేషన్ నిర్వహణపై, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె రాష్ట్రంలో ప్రైవేటు భవనాలలో నిర్వహిస్తున్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్లకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి, భవనాలను నిర్మిస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా, అత్యవసర వైద్య సేవలు పొందగలిగే చోట స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఇంకా ప్రభుత్వ స్థలంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మిస్తామని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా, నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్రమంతటా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించి డ్రెయిన్ల లో సిల్ట్ ను తొలగించాలని, పొదలను తొలగించాలని, రహదారులను శుభ్రపరచాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల నివారణ కై స్ప్రే చేయించాలని, బ్లీచింగ్ చేయించాలని, చెత్త కుప్పలను తొలగించాలని తెలిపారు. ఇసుక, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రతి చెక్ పోస్ట్ కు ఆఫీసు షెడ్డును, బూమ్ బారియర్లను, కెమెరా స్తంభాలను ఏర్పాటు చేసి, సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఇసుక రవాణా వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ పరికరాలను అమర్చాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ రెండవ దశలో మంజూరైన నాలుగు చెక్ పోస్ట్ లు పూర్తి చేసినట్టు తెలిపారు. మూడవ దశ కింద మంజూరైన 16 చెక్ పోస్ట్ లలో 11 చెక్ పోస్టుల పనులు పురోగతిలో ఉన్నట్టు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ జాయింట్ కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జిల్లాలోని మొత్తం 583 సబ్ సెంటర్ల కు గాను, 287 సబ్ సెంటర్లు ప్రైవేటు భవనాలలో నిర్వహిస్తున్నారని, వాటికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, నూతన భవనాలను నిర్మిస్తామని తెలిపారు. తక్షణమే ఈ సబ్ సెంటర్ లకు అనుకూలమైన చోట స్థలాన్ని గుర్తించి, కేటాయించాలని జాయింట్ కలెక్టర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎల్. శివ శంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ తిరుపతి రావు, ఈ ఈ ఉమేష్, జడ్పీ సీఈవో నాగార్జునసాగర్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్ ఈ, రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంస్కృత భాష ద్వారానే ప్రపంచ శాంతి



సాగర్‌నగర్: సంస్కృతం ప్రాచీన భాష అని, ప్రపంచ శాంతి అనేది కేవలం సంస్కృత భాష ద్వారానే సాధ్యమని సంస్కృత భారతీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుందర్ రాజ్ పెరుమాళ్ పేర్కొన్నారు. రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ మరియు గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ సంయుక్తంగా నిర్వహించిన సర్టిఫికేట్ మరియు డిప్లొమో కోర్సులలో ఉత్తీర్ణులకు సర్టిఫికేట్‌లను బుధవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై అందజేశారు . గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ డైరెక్టర్ నళిని మాట్లాడుతూ సంస్కృతి భాష ఉన్నతమైన భాష అని గాంధీయన్ స్టడీస్ ద్వారా గత 3 సంవత్సరాలలో దాదాపుగా 200 మంది సంస్కృతంలో శిక్షణ పొందారని, ఈ ఏడాది మరో 80 మంది కొత్తగా ప్రవేశం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృత శిక్షకులు సామల మోహన్, కేంద్ర సహ సంయోజకులు వెంకట్రామం సహా పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



సబ్బవరం: మండలంలోని ఆరిపాక పంచాయితీలోని పెదయాతపాలెం గ్రామంలో విశాఖపట్నం శ్రీ రాఘవేంద్ర హాస్పటల్ వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత శిబిరం వైసిపి నాయకుడు శరగడం రాము అధ్యక్షతన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించారు. సుమారు 100 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర హాస్పటల్ డాక్టర్‌లు ఆరిపాక మాజీ ఎంపిటిసి అప్పలనాయుడు, శరగడం కోటేశ్వరరావు, రాపేటి శివసత్యనారాయణ (పాల సంఘం అధ్యక్షుడు) అప్పారావు, కాల శ్రీను, శరగడం నాగేష్, కాల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సాలివాహన సంఘ వీధిలో బోరు వేసినందుకు హర్షం



సబ్బవరం: మండలంలో అంతకాపల్లి గ్రామంలో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు ఎంపిడివో రమేష్‌నాయుడు బోరుకు 75 వేలు రూపాయలు మంజూరు చేసారు. సాలివాహన వీధిలో త్రాగునీటికి ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్నారు. పంచాయితీ కొళాయిలు నీరు రోజు విడిచి రోజు ఇవ్వడం వలన నీరు చాలటం లేదు. సాలివాహన సంఘం వారు అడిగిన వెంటనే ఇచ్చినందుకు వార్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మంగళవారం సాలివాహన వీధిలో బోరు వేసేందుకు మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు, మాజీ ఆర్‌ఈసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, మాజీ సర్పంచ్ గోవింద్‌కు మా సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేసారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, రావాడ శ్రీరామ్మూర్తి, గొర్లి ఎర్రినాయుడు, గొంప రమణ, ఉరిమి ఈశ్వరరావు, మానేపల్లి అప్పారావు, వెంకటస్వామి, శ్రీను, శ్రీకాకుళపు భీముడు, ఈశ్వరరావు, ఉరమి రాము తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డులు తప్పని సరి

**ఎంపిడివో రమేష్ నాయుడు**

సబ్బవరం: మండల పరిషత్ సిబ్బందికి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని ఎంపిడివో బి.రమేష్ నాయుడు సూచించారు. ఆయన సిబ్బందితో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్నీ అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవశకం సర్వే సకాలంలో పూర్తి చేసిన సిబ్బందిని ఎంపిడిఓ అభినందించారు. త్వరలోనే నవశకం కార్డులు మండల కేంద్రానికి రానున్నాయన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ నాలుగు కార్డులు చొప్పున ప్రభుత్వం అందిస్తుందన్నారు.

# ప్రతిభ విద్యాలయానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ మంజూరు

**హర్షం వ్యక్తం చేసిన ప్రతిభ కరస్పాండెంట్ ఏ.రాము**



సబ్బవరం: కేంద్ర ప్రభుత్వ నిధులు నుండి విశాఖ జిల్లాలో మూడు స్కూల్లు ఎంపిక చేసారు. విశాఖపట్నం టెంపినీ స్కూల్, భాష్యం స్కూల్, సబ్బవరం ప్రతిభ విద్యాలయం స్కూల్‌కి ఒక్కొక్క స్కూల్‌కి 20 లక్షలు నిధులతో అటుల్ టింకరింగ్ ల్యాబ్ మంజూరు చేసారు. అందులో భాగంగా సబ్బవరం ప్రతిభ విద్యాలయం 20 లక్షలు నిధులతో అటుల్ టింకరింగ్ ల్యాబ్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లాలో 3 మంజూరు చేయగా ఒకటి సబ్బవరం ప్రతిభ స్కూల్‌కు ఎంపిక చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి అధికారులకు ప్రతిభ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, విద్యార్థులు, సిబ్బంది తరపున హర్షం వ్యక్తం చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు సాంకేతికత అందిస్తానని కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ తెలిపారు.

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం



సింహాచలం : సింహాచలం అడవివరం శాఖ గ్రంథాలయంలో వినియోగదారుల హక్కుల సంస్థ చినగదిలి మండల అద్యక్షుడు విజినిగిరి. బాలభానుమూర్తి మరియు సిటీ సంయుక్త కార్యదర్శి లోగిశ. గణేష్ ఆద్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ పాఠకులు వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకొనే విధంగా గ్రంథాలయ అధికారి పి.వి.యన్.రాజుకు వినియోగదారుల హక్కులకు సంబంధించిన పుస్తకం వితరణ ఇవ్వడంతో పాటు పాఠకులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బాలభానుమూర్తి మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా కొనుగోలు సమయంలో వినియోగదారులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

వినియోగదారుల ఉద్యమ ప్రాముఖ్యతను తెలిపి, వారి హక్కులు మరియు బాధ్యతల పట్ల చైతన్యం కల్పించడం కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు.1986లో డిసెంబరు 24న జాతీయ వినియోగ దారుల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం పొందింది. అందువల్ల ఆ రోజును ప్రామాణికంగా తీసుకొని ప్రతి సం''డిసెంబర్ 24ను'జాతీయ వినియోగదారుల దినోత్సవం గా జరుపుకొంటున్నాము. వినియోగదారులు వారి హక్కులు, పరిరక్షణ ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు

# ఉపాధి హామీ పథకంలో భారీ అక్రమాలు

**సుమారుగా 40 లక్షల కుంభకోణం .. కైలాసపట్నంలో బహిరంగ దోపిడీ**

**తక్షణ రికవరీ చేయించిన అధికారులు**



కోటవురట్ల: కోటవురట్లలో మంగళవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో భారీ కుంభకోణాలు వెలుగులోకి వచ్చాయి. కైలాసపట్నం, పికెపల్లి, బికెపల్లి, అన్నవరం, తంగేడు గ్రామాల్లో ఉపాధి హామీలో భారీ అక్రమాలు జరిగినట్లు అధికారులు ప్రజావేదికలో వెల్లడించారు. ఉపాధి హామీ అక్రమాల్లో జిల్లాలో మొదటి స్థానంలో కోటవురట్ల ఉందని అధికారులు చెప్పడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

కోటవురట్ల మండల కేంద్రంలో మంగళవారం ఏపిఒ నాగరాజు మండల పరిషత్ ఆవరణలో ఉపాధి పనులపై బహిరంగ ప్రజావేదిక జరిగింది. 2018-2019 సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపై అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మల్లిఖార్జునరావు వేదిక ద్వారా గ్రామాల వారీగా జరిగిన పనుల వివరాలు, ఖర్చులు వివరాలు, అక్రమాలను వివరించారు. ఈ ప్రజావేదికలో అనేక అక్రమాలు భయటపడ్డాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలోనే కాకుండా హౌసింగ్ పథకంలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. కర్రి కనకం అనే మహిళ ఇల్లు నిర్మించకుండానే బిల్లులు తీసుకున్నారని స్పష్టమైంది. దీంతో అధికారులు ప్రజావేదికలోనే రికవరీ పెట్టారు.

ఈ కార్యక్రమంలో అడిషినల్ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లిఖార్జునరావు, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసకుమార్, విజిలెన్స్ అధికారి చంద్రకళ, ఎంపిడిఒ సువర్ణరాజు, పలు శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్సిడీ ఉల్లి నిల్వలు పెంచాలి

- వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లుంచాలి
- రైతుబజార్‌ను ఆకస్మిక తనిఖీ
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



అక్కయ్యపాలెం: ఆకాశాన్నంటు తున్న ఉల్లి ధరలను అదుపులో ఉంచేందుకు రైతు బజార్లలో వినియోగదారులకు అందుబాటు లో సబ్సిడీ ధరలలో ఉల్లి నిల్వలను అధికంగా ఉంచేలా తగు ఏర్పాట్లను చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు మంగళవారం గంటా శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. అక్కయ్యపాలెం రైతు బజార్‌ను ఆకస్మికంగా సందర్శించిన అనంతరం వినియోగదారులనుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతు బజార్ యొక్క కార్యక్రమాల నిర్వహణ, అవసరాల మేరకు తగిన ఉల్లి నిల్వలు ఉన్నదీ లేనిదీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా రేషన్ డిపో లేదా వార్డు వాలంటీర్ ద్వారా సబ్సిడీ ఉల్లిపాయలు సర ఫరా చేయుటకు తగు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు, మార్కెటింగ్ శాఖ అధికారులు, వార్డు అధ్యక్షులు, ఎక్స్ కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధూ



సింహాచలం: సింహాచల శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారిని భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి .వి . సింధూ దర్శించుకున్నారు. సింహగిరికి వచ్చిన ఆమెకు ఆలయ ఈ .ఓ .ఎం వెంకటేశ్వరరావు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు .ఆమె ఆలయంలోని కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని బేడా ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో అర్చకులు ఆమె పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం బేడా మండపంలో వేదపండితులు ఆశీర్వదించగా ఈ .ఓ .స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు .

# జె.ఆర్.నగర్ కాలనీ పరిసరాల పరిశుభ్రత అభినందనీయం



విశాఖపట్నం : జె.ఆర్.నగర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా మరియు స్వచ్ఛ సర్వేక్షణ్-2020 లో భాగంగా 9వ వార్డులోని జె.ఆర్.నగర్‌లో మంగళవారం జివియంసి కమిషనర్ డా.జి.సృజన పర్యటించారు. జె.ఆర్.నగర్ కాలనీ మహిళలు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆమె "జల సంరక్షణలో జె.ఆర్ నగర్ అనుసరించిన పద్ధతులు" అనే 40 పేజిల పుస్తకాన్ని ఆవిష్కరించారు. జివియంసికి చెందిన ఇద్దరు పారిశుధ్యకార్మికుల సేవలను గుర్తించి శాలువా, నగదుతో సత్కరించారు. జె.ఆర్.నగర్‌లోని చేపటి ్టన కార్యక్రమాలు, సాధిం చిన విజయాలను ఒక సమగ్ర నివేదికగా చంద్రకళ అనే మహిళ కమిషనర్‌కు సమర్పించి వాటి గురించి వివరించారు. అనంతరం కమిషనర్ కాలనీలో పర్యటిస్తూ ప్రతి చోట పచ్చదనం పరిశుభ్రత పాటించడం, మొక్కలు ముఖ్యంగా ఎక్కువ ప్రాణవాయువు ఇచ్చేవి, నీటిని సంగ్రహించే మొక్కలను నాటడం, ఎన్నోరకాలైన పూలమొక్కలను చూసి కమిషనర్ కాలనీ వాసులను అభినందించారు. స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ తో కూడిన స్థూపాన్ని చూసి ఇలా ప్రతి కాలనీలో ఏర్పాటు చేస్తే ప్రజలలో మరింత అవగాహన పెరుగుతుందన్నారు. ప్రతి అపార్టుమెంట్‌లోను తడిపొడి చెత్త వేరు వేరుగా చేసి డ్రమ్స్‌లో వేయడం గమనించారు. కాలనీలో రెండు చోట్ల 6ఇ4ఇ4 అడుగుల పరిమాణంతో కంపోస్టు పిట్స్‌ను ఏర్పాటుచేసి ఆ ఎరువును మొక్కలు వాడుతున్నట్లు అక్కడ మహిళలు కమిషనర్‌కు తెలిపారు.

అపార్టుమెంట్ వాసులు గత నెలలోపులోనే కాలనీలోను, రోడ్ల ప్రక్కన 7 ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్ల మధ్య 14 ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయడమే కాకుండా, మూడు అపార్టమెంట్ల నుంచి వచ్చే నీటిని పాత బావులకు కలపడం జరిగిందని తెలిపారు. కాలనీలో వర్షపునిరు ప్రవహించే కాలువలను కూడా రోడ్డు పక్క ఉన్న ఇంకుడుగుంతలకు కలపడం జరిగిందని తెలిపారు. వారు ఆదా చేసిన నీటిని భూగర్భ జల నిపుణులద్వారా లెక్క వేయించడం జరగగా ఇంకుడుగుంతల ద్వారా ఏడాదికి సుమారుగా 7 లక్షల 45 వేల 65 లీటర్ల నీరు భూమిలోకి చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జెఆర్‌నగర్‌కు జలసంరక్షణలో దేశంలోనే 3వ అతిప్రసిద్ధ కాలనీగా లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం లభించినట్లు, కేంద్రప్రభుత్వ జలవనరుగల మంత్రిత్వశాఖ ప్రతి ఏటా ఇచ్చే బహుమతులలో జె.ఆర్.నగర్‌కు ఈ గౌరవం లభించిందని తెలియజేశారు. కమిషనర్ మాట్లాడుతూ జె.అర్ నగర్‌కి రావడం చాలా సంతోషంగా ఉందని, కాలనీవాసుల ఐకమత్యం, స్వచ్ఛత విషయంలో కాలనీ వాసులు తలపెట్టిన కార్యక్రమాలను ఆమె కొనియడారు. కాలనీ వాసులు అసురిస్తున్న పద్ధతులు, అందరికి ఉపయోగపడతాయని, ఈ రకమైన ఆలోచనలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కాలనీ వాసులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్‌కు వివరించగా పరిశీలించి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు

# హింసకు తావులేని కోళ్ల పందాలు జరగాలి



పశ్చిమగోదావరి: జూదానికి, హింసకు తావులేని కోళ్లపందాలు సంక్రాంతి పండగలో జరగాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు. సంక్రాంతి పండగలో కోళ్ల పందాల సాంప్రదయం గురించి ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరి జిల్లాలు సంక్రాంతి పండగ సాంప్రదాయలకు ప్రతీక అని ఆయన గుర్తు చేశారు. అమరావతి రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. అమరావతి అభివృద్ధి ఏమాత్రం తగ్గదని ఎంపీ రఘురామ కృష్ణంరాజు స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల అభివృద్ధిలో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. విశాఖపట్నం రాజధానితో ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంపీ రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## కుదేలైన బిజెపి

జర్ఖండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జర్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)- కాంగ్రెస్ కూటమి విజ య దుందుభి మోగించడం దేశవ్యాప్తంగా ప్రాంతీయ శక్తులకు, బహుళత్వాన్ని గౌరవించే ప్రజాస్వామ్య ప్రియులకు ఉత్తేజాన్నిస్తున్నది. రాష్ట్రం కోసం జేఎంఎం సుదీర్ఘ ఉద్యమం సాగించినప్పటికీ అధికారం చేపట్టడానికి అవసరమైనంత సొంత బలం ఇప్పటివరకు లభించలేదు. ఇప్పుడు కూడా సొంతంగా మెజారిటీ సాధించనప్పటికీ, ఒక కూటమికి నాయకత్వం వహించి అతిపెద్ద పార్టీగా అవతరించడం విశేషమే. 81 సీట్లున్న జార?ండ్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి కనీసం 41 స్థానాలు గెలుచుకోవాలె. 2000 సంవత్సరంలో ఏర్పడిన జార?ండ్‌లో ఎప్పుడూ అస్థిర ప్రభుత్వాలే ఏర్పడుతున్నాయి. బీజేపీ ప్రధాన పార్టీగా చక్రం తిప్పినప్పటికీ, ఆ తర్వాత బలమైన పార్టీగా జార?ండ్ ముక్తి మోర్చానే నిలదొక్కుకుంటున్నది. 2000, 2004 అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమిదే పైచేయిగా ఉన్నా పూర్తి మెజారిటీ తెచ్చుకోలేకపోయింది. 2009 అసెం బ్లీ ఎన్నికల్లో ఎన్డీయేతో పోలిస్తే యూపీఏ పరిస్థితి మెరుగ్గా ఉన్నప్పటికీ, మెజారిటీ సీట్లు తెచ్చుకోలేకపోయింది. 2014లో మొదటిసారి బీజేపీ మిత్రపక్షమైన ఏజేఎస్‌యూతో కలిసి 42 స్థానాల తో బొటాబొటీ మెజారిటీ సాధించింది. జేఎంఎంకు 19, జార?ండ్ వికాస్ మంచ్ (ప్రజాతాంత్రిక్)కు ఎనిమిది, కాంగ్రెస్‌కు ఆరు, ఇతరులకు ఆరు స్థానాలు లభించాయి. కానీ ఈసారి జేఎంఎం కూటమి బీజేపీని మట్టి కరిపించి అంతకుమించిన మెజారిటీ సాధించడం విశేషం. ఏ రాష్ట్రంలోనైనా మొదట స్థానిక పార్టీతో పొత్తుపెట్టుకోవడం కొంచెం బలపడగానే ఆ పార్టీ ని దెబ్బతీయడం బీజేపీకి అలవాటే. అందుకే బీజేపీ అహంకారం వల్లనే ఈ ఓటమి లభించిందని ఈ ఎన్నికల ఫలితాల పట్ల శివసేన వ్యాఖ్యానించింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలోని మొత్తం 14 స్థానాలలో పదకొండు బీజేపీ, ఒకటి ఆ పార్టీ మిత్రపక్షం ఏజెఎస్‌యూ గెలుచుకున్నాయి. బీజేపీ ప్రభుత్వంపై అనేక ఆరోపణ లు ఉన్నప్పటికీ లోక్‌సభ ఎన్నికలలో గెలువడం ఆ పార్టీ నాయకుల ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. దీంతో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో ఏజేఎస్‌యూను పక్కనపెట్టింది. స్థానిక నాయకులు మిత్రపక్షం ఏజేఎస్‌యూతో చర్చలు సాగిస్తుండగానే, బీజేపీ అధిష్టానం అన్ని స్థానాలకు పోటీ చేస్తామంటూ మొదటి విడుత జాబితాను విడుదల చేసింది. ఒంటెద్దు పోకడకు ఫలితం అనుభవించింది. మరోవైపు సోనియాగాంధీ నాయకత్వం చేపట్టిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జార?ండ్ ఎన్నికల సందర్భంగా ఎంతో పరిణతి తో వ్యవహరించింది. జేఎంఎం కన్నా చిన్నభాగస్వామిగా మారడంతోపాటు ఆ పార్టీకి ముఖ్యమంత్రి అభ్యర్థిత్వాన్ని ముందుగానే అంగీకరించింది. సీనియర్ నాయకులు కొందరు ఒంటరిగా పోటీచేయాలని, ముఖ్యమంత్రి పదవిని వదులుకోకూడదని ఎంతచెప్పినా అధిష్టానం అంగీకరించలేదు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలలో అధికారం కోల్పోయిన బీజేపీకి జార?ం డ్ ఓటమి మనోస్థైర్యాన్ని దెబ్బతీసేదిగా ఉన్నది. త్వరలో ఢిల్లీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ప్రాంతీయ పార్టీలు బలమైనవిగా ఆవిర్భవిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. జేఎంఎం కూటమి విజయం పట్ల తూర్పున మమతాబెనర్జీ మొదలుకొని పశ్చిమాన శరద్‌పవార్ వరకు హర్షం వ్యక్తం చేయడం గమనార్హం. జర్ఖండ్ రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. 2011-12లో 2.5 శాతం ఉన్న నిరుద్యోగం 2017-18 నాటికి 7.7 శాతానికి చేరుకున్నది. 39 శాతం పేదలు దారిద్ర్య రేఖ కు దిగువన ఉన్నారు. ఆర్థిక మందగమనం ప్రభావం వల్ల రాష్ట్రంలోని పరిశ్రమలు దెబ్బతింటున్నాయి. ఈ ఏడాది మార్చి నుంచి జూలై మధ్యకాలంలోనే అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. అత్యంత భారీ ఖనిజ సంపద, ప్రక ృతి వనరులన్న రాష్ట్రం జార?ండ్. దేశంలోని ఖనిజ వనరుల్లో నలభై శాతం జార?ండ్‌లోనే ఉన్నాయి. వీటి ఆధారంగా నడిచే పరిశ్రమలున్నాయి. అడవులున్నా యి, నదులున్నాయి. వ్యవసాయంపై సగం జనాభా ఆధారపడి ఉంటుంది. ఇంత సంపన్న రాష్ట్రం లో దశాబ్దాల పాటు స్వీయపాలన కోసం అలమటించింది. సొంత రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా భూమి పుత్రులకు అధికారం దక్కడం లేదు. భూమి పుత్రుల ఆకాంక్షల కన్నా పారిశ్రామిక అధిపతుల మాటే ఎక్కువగా చెల్లుబాటయ్యే అవకాశం ఉన్నది. ఇటువంటి సందర్భాలలో భూమి పుత్రులకు అన్యాయం జరుగకుండా చూడవలసిన బాధ్యత జాతీయ రాజకీయ పక్షాలు చేపట్టాలె. లేకపోతే పార్లమెంటరీ వ్యవస్థ పరిధిలో న్యాయం పొందని వర్గాలు ఆందోళనల మార్గాలను ఎంచుకోవచ్చు. కానీ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి బదులు వివిధ సామాజికవర్గాల నాయకులను ప్రలోభపెట్టి ఓట్లు వేయించుకోవడం, సమాజాన్ని చీలగొట్టి ఉద్వేగాలతో రాజకీయ లబ్ధి పొందడం బీజేపీకి అలవాటైంది.

## రాయచోటిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రాయచోటి: వైఎస్సార్ జిల్లా రాయచోటిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.1272 కోట్లతో జీఎన్‌ఎస్‌ఎస్ మెయిన్ కెనాల్ నుంచి కాలేటివాగు రిజర్వాయర్, అక్కడి నుంచి చక్రాయపేట, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల చెరువులకు నీరందించి తద్వారా ఆయకట్టును స్థిరీకరించేందుకు ఏర్పాటు చేయనున్న ఎత్తిపోతల పథకానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. రూ. 340.60 కోట్లతో రాయచోటిలో చేపట్టే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పట్టణాభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ. 23 కోట్లతో రాయచోటి ఆస్పత్రిని 50 నుంచి 100 పడకలకు విస్తరించే పనులకు, రూ.11.55 కోట్లతో రాయచోటి నియోజకవర్గంలో నిర్మించనున్న గ్రామ సచివాలయ భవనాలకు, రూ. 15.52 కోట్లతో నియోజకవర్గంలో చేపట్టనున్న సీసీ రోడ్లు నిర్మాణానికి, రూ.31.7 కోట్లతో సీసీ డ్రెయిన్స్ , రూ.కోట్లతో రాయచోటి మండలంలో చేపట్టనున్న తాగునీటి పథకాలకు, రూ.18 కోట్లతో చేపట్టనునన మైనార్టీ రెసిడెన్సియల్ స్కూలు కాంప్లెక్స్, రూ. 20.95 కోట్లతో నిర్మించనున్న కడప డిస్ట్రిక్ట్ పోలీసు కార్యాలయ భవనాలకు శంకుస్థాపన శిలాఫలకాలను ముఖ్యమంత్రి జగన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా, మంత్రులు ఆదిమూలపు సురేశ్, అనిల్ కుమార్ యాదవ్, చీఫ్ విప్ రాయచోటి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే స్థానిక ఎన్నికలు: మంత్రి బొత్స

విశాఖపట్నం : ఉత్తరాంధ్రలో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది వైఎస్ పాలనలోనేనని పురపాలకశాక మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లాలోనే వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో మంగళవారం మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులతో సమావేశం నిర్వహించారు. విశాఖలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన, వార్డుల విభజన, విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ వీఎంఆర్‌డీఏ కమిషనర్ కోటేశ్వరరావు, జీవీఎంసీ కమిషనర్ సృజన పాల్గొన్నారు.

## అబద్ధాల వల్లే హుద్‌హుద్ తుఫాన్ వచ్చింది



విశాఖపట్టణం : ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి చంద్రబాబు, దేవినేని ఉమా, ధూళిపాళ్ల నరేంద్రలాంటి వారు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొయ్య ప్రసాదరెడ్డి మంగళవారం ధ్వజమెత్తారు. 14 ఏళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు ఒక్క రూపాయి కూడా వెచ్చించకుండా దుర్మార్గ పాలన నడిపారని విమర్శించారు. విశాఖలోని ఎయిర్‌పోర్టు, ఫార్మాసిటీ, నౌకాశ్రయం, అచ్యుతాపురం ఎస్‌ఈజెడ్‌లు వైఎస్సార్ హయాంలోనే వృద్ధి చెందాయని, ఆయన మరణానంతరం విశాఖ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. నగరానికి ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వస్తే ఏదో జరిగిపోయినట్టు హడావిడి చేస్తున్నారని, ఉత్తరాంధ్రపై దుష్ప్రచారం ఆపాలని కోరారు. లేకపోతే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. అతి తక్కువ ఖర్చుతో రాజధాని నిర్మాణం అవుతుందని ముఖ్యమంత్రి విశాఖను ఎంచుకున్నారని, కక్షతో మాకొచ్చే అవకాశాన్ని దెబ్బతీయొద్దని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు పాలన అంతా అబద్దాలతోనే సాగిందని, ఆ అబద్దాల వల్లే హుద్‌హుద్ లాంటివి వచ్చాయని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రకు చెందిన నాయకులు మీ అభిప్రాయన్ని మీ నాయకులకు తెలియజేయాలని ప్రసాదరెడ్డి సూచించారు. మరోవైపు రైతుల పట్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి ఉన్న కమిట్‌మెంట్ దేశంలో మరే నాయకుడికి లేదని ప్రశంసించారు.

## రైల్వేల సంస్థాగత సంస్కరణలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ : భారతీయ రైల్వేల పరివర్తక సంస్థాగత పునర్నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం మంగళవారం ఆమోదం తెలిపింది. భారత దేశ అభివృద్ధి యాత్ర సుదీర్ఘంగా సాగడం కోసం భారతీయ రైల్వేలను వృద్ధి చోదక శక్తిగా తీర్చిదిద్దేందుకు ఈ సంస్కరణలు దోహదపడతాయని, ఇది చరిత్రాత్మక నిర్ణయమని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. రైల్వేలలోని ఎనిమిది గ్రూప్-ఏ సర్వీసులను కలిపి ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐఆర్ఎంఎస్)గా ఏకీకృతం చేయడం కూడా ఈ సంస్కరణల్లో భాగమని ప్రభుత్వం తెలిపింది. దీనివల్ల డిపార్ట్‌మెంటలిజంను అంతం చేయవచ్చునని పేర్కొంది. రైల్వేలు సజావుగా పని చేయడానికి, నిర్ణయీకరణ వేగవంతం కావడానికి, సంస్థకు సమన్వయంతో కూడిన దార్శనికతను రూపొందించేందుకు దోహదపడుతుందని తెలిపింది.

రైల్వే బోర్డుకు చైర్మన్ ఉంటారని, ఆయనే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేస్తారని, ఈ బోర్డులో నలుగురు సభ్యులు, కొందరు స్వతంత్ర సభ్యులు ఉంటారని తెలిపింది. ఈ నెల 7, 8 తేదీల్లో పరివర్తన్ సంఘోష్టి నిర్వహించినట్లు, రైల్వే అధికారుల ఏకాభిప్రాయంతో, మద్దతుతో ఈ సంస్కరణలను చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

## కవి సమయం

### చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మరాదు

మనిషి పుట్టుకతోనే గొప్పవాడు కాడు, కాలేడు, కాబోడు. సహజంగా గొప్పవారికి పుడితే వారి వారసులుగా సంపద, హోదా లభిస్తాయి. కానీ అందరికీ అలా జరుగుతుందనేది లేదు. విధి ఎదురు తిరిగితే తన కన్నవారి నుంచి ఎటువంటి సహాయం, వారసత్వం లభించకపోవచ్చు. ఉదాహరణకు సూర్యుడి పుత్రుడయిన కర్ణుడు విధి లిఖతమున సూతపుత్రుడిగానే జీవితాన్ని గడుపవలసి వచ్చింది. అప్పుడు కేవలం అతని స్వంత శక్తి సామర్థ్యాలే అతన్ని గొప్పవాడిగా నిలబెట్టాయి. కాబట్టి మా వంశం అంత గొప్ప ఇంత గొప్ప అనుకోవడం మానుకోవాలి. అలాగే వారసత్వంగా దేనినైనా ఆశించడం కూడా మానుకోవాలి. స్వంతంగా మన శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలి. కానీ అలా అనుకుని కేవలం తమ స్వంత శక్తిపై ఆధారపడేవారు ఈ రోజుల్లో ఎందరున్నారు. అందరూ ప్రతిపనికీ సిఫార్సుతోనే వస్తున్నారు. దేశంలో ఇంకా వారసత్వ జాడ్యము నశించలేదు. ఎంతో కొంత పలుకుబడి ఉన్నవాళ్లకే అవకాశాలు దక్కుతున్నాయి. ఉన్నవారు ఇంకా పెద్దవారవుతున్నారు. లేనివారు ఇంకా దరిద్రులుగా మారుతున్నారు. ఇది కొనసాగుతూనే వుంది. ఇది ఆగాలంటే మనలోనే చైతన్యం రావాలి. ఎవరిదో పేరు లేనిదే మనమేమీ సాధించలేమా అని ఆలోచించాలి. సిఫార్సుతో పైకి రావడం పనిచేయించుకోవడం ఆత్మవంచనే తప్ప మరొకటి కాదు. ఈ విషయాన్ని గురించి ఓ శతక కవి ఏం వ్రాశాడో చూడండి.

ఎంతటి మహనీయునకు ఉద్భవించిన
తలవ్రాత మార్చంగ తరముగాదు
సూర్యుని పుత్రుండు సూత పుత్రుడుగాదె ?
మంచి మాట వినుర మానవుండ !

...రన

వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి: చతుర్దశి ఉ.11.22; జ్యేష్ఠ సా.5.08; రా.వ.1.09ల 2.45. | బుధవారం 25-12-2019

a **మేషం :** దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయులకు, మార్కెట్ రంగాలవారికి ఆందోళన తప్పదు. ఎల్ఐసీ, పోస్టల్ ఏజెంట్లకు శ్రమాధిక్యత, ఆందోళన తప్పవు. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. b **వృషభం :** ఆర్థిక విషయాలలో మీ లెక్కలు తారుమారు కాగలవు. ఉద్యోగస్తులకు యూనియన్ వ్యవహారాల వల్ల క్షణం తీరిక ఉండదు. స్త్రీలు కొన్ని విషయాలను పట్టించుకోకపోవడం శ్రేయస్కరం. సొంతంగా ఏదైనా వ్యాపారం చేయాలనే మీ ఆలోచన అమలులో పెడతారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. c **మిథునం :** ప్రింటింగ్, స్టేషనరీ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. కొబ్బరి, పండు, పూలు, చిరువ్యాపారాలకు లాభదాయకంగా ఉంటుంది. డబ్బులు మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేస్తారు. మీ కుటుంబీకులతో కలిసి ఆలయాలను సందర్శిస్తారు. కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారమయ్యే అవకాశం ఉంది. d **కర్కాటకం :** వస్త్ర, బంగారం, గృహోపకరణాలు, ఫ్యాన్సీ వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు. విదేశీయానం నిమిత్తం చేస్తున్న యత్నాలలో ఆటంకాలు తొలగిపోతాయి. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. e **సింహం :** పొదుపు పథకాల దిశగా మీ ఆలోచనలు ఉంటాయి. గతంలో విడిపోయిన భార్యభర్తలు కలిసే అవకాశం ఉంది. నిర్మాణ పనులలో నాణ్యతా లోపం వల్ల కాంట్రాక్టర్లకు చికాకులు తప్పవు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. పాతమిత్రుల కలయికతో గత విషయాలు జ్ఞప్తికి వస్తాయి. f**కన్య :** వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి. స్త్రీలు అనవసరం విషయాల్లో జోక్యం చేసుకోవడం వల్ల భంగపాటుకు గురవుతారు. మొండి బాకీలు వసూలవుతాయి. ప్రతి విషయంలోను స్వయంశక్తినే నమ్ముకోవడం ఉత్తమం. సోదరీ, సోదరుల మధ్య ప్రేమానురాగాలు బలపడతాయి. ఆలయాలను సందర్శిస్తారు. g **తుల :** విద్యా సంస్థలలోని వారికి ఆందోళనలు తప్పవు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింట్ వ్యాపారస్తులకు శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఐరన్, ఆటోమొబైల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలలోని వారికి ఒత్తిడి పెరుగుతుంది. ఆత్మీయులకు మీ సమస్యలు తెలియజేయటం వల్ల ప్రయోజనం ఉంటుంది. h **వృశ్చికం :** రాజకీయాలలో వారికి ఊహించని అవరోధాలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన బలపడుతుంది. ఉద్యోగస్తుల్పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలకు షాపింగ్‌లో ఏకాగ్రత అవసరం. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం. i**ధనుస్సు :** విదేశీయానం కోసం చేసే యత్నాలు కలిసి వస్తాయి. ఉద్యోగస్తులు సభ, సమావేశాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికి అందుతుంది. వాహనం నడుపుతున్నప్పుడు మెళకువ అవసరం. వైద్యులకు శస్త్ర చికిత్స చేయునపుడు ఏకాగ్రత చాలా అవసరం. హోటల్, తినుబండారాల వ్యాపారస్తులకు సంతృప్తి కానవచ్చును. j **మకరం :** వృత్తిపరమైన ప్రయాణాలు అధికమవుతాయి. స్త్రీలకు ప్రకటన పట్ల ఆసక్తి పెరుగుతుంది. రిప్రజెంటేటివ్‌లు, ఉపాధ్యాయులకు ఒత్తిడి, త్రిప్పట అధికమవుతాయి. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టాలను ఎదుర్కొంటారు. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం :** మీ కళత్ర మొండివైఖరి మీకెంతో చికాకు కలిగించగలదు. బ్యాంకింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. మీ భవిష్యత్ ప్రణాళికలను ఎవరితోనూ చర్చించవద్దు. పుణ్య కార్యక్రమాల మీద మక్కువ పెరుగుతుంది. L **మీనం :** ఆర్థిక కార్యకలాపాలు మీ యొక్క స్వయంపాలన వలన సానుకూలం కాగలవు. ఐరన్, ఆటోమొబైల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలోని వారికి ఒత్తిడి పెరుగుతుంది. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. స్థిర చరాస్తుల వ్యవహారాలు, మీ పాత సమస్యలు త్వరలోనే ఓ కొలిక్కి వస్తాయి.



## లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

### సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంతాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలనుకుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామివారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణుచిత్తుడు బాధపడుతుంటే.. రంగనాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ంతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశురం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**WANTED**

HIGHER SOCIAL, ENGLISH, MATHS, PET TEACHERS, **P.A.** TO SCHOOL CHAIRMAN WITH PG & HIGH COMPUTER KNOWLEDGE (MALE OR FEMALE), SUPERVISOR FOR **DAFFODILS SCHOOL, MADHAVADHARA, VUDA COLONY**.
Mail: daffodilprincipal@gmail.com

Daffodils
School for a bright future
CELL: 8096262345

2020 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

**LOSS OF PASPSORT**

**I, VATSAVAI VIJAY KUMAR RAJU, S/O VATSAVAI VENKATA RAMARAJU, Residing at D.No.31-58-56/5/1, PHASE:II, MATHUSRI NAGAR, VADLAPUDI, KURMANNAPALEM, VISAKHAPATNAM, AP 530046, hereby declare that I lost my original Passport No.E7627727, Issued on 23rd FEB, 2004 by Passport Office, Visakhapatnam, Valid upto: 22nd FEB, 2009, while I was traveling by bike from my house Mathusri Nagar to Kurmannapalem, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact**
**8309165454**

## గ్రామాల్లో క్రిస్మస్ సందడి

గొలుగొండ : గ్రామాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది. మండలంలో గొలుగొండ, జోగుంపేట, లింగంపేట, పాకలపాడు, చీడిగుమ్మల తదితర గ్రామాల్లో చర్చిలు విద్యుత్ కాంతులతో ధగధగ లాడుతున్నాయి. భారీ స్టార్స్ కాంతులు విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

క్రిస్మస్ గ్రీటింగ్స్, స్టార్సు విక్రయాలు జోరందుకుంటున్నాయి.

**In the Honourable Court of the Family Judge Court At Visakhapatnam.**
**FCOP . 1482/2019**

**Between :**
**Kola (Maddi) Pavani ...petitioner**
**And**
**Kola Rudradev ...Respondent**
**To**
**Kola Rudradev**
**S/o.Kalidas,**
**Hindu, Aged 45 years,**
**R/at D.No.58-15-126,**
**Santhi Nagar, N.A.D.Kotha Road,**
**Visakhapatnam - 530009.**

**NOTICE**

Please take notice that the above FCOP. 1482/2019 filed by the petitioner aganist for the Respondent, for grant of Divorce, and the Honourble Court was pleased to order issue of notice to you by way substituted service of Notice paper publication as you are intentionally avoid service of Notice.

You are here by Notice to appear before the above mentioned court on **31-01-2020 at 10.30 A.M.** in person or through advocate in the above FCOP 1482/2019, or else the matter will be heard and determine in your absence.

**R.Appa Rao (Nani)**
**Advocate & Notary**
**Flat No.201,**
**Sai Sravanthi Appts,**
**Near Sivalayam, K.R.M.Colony,**
**Seethammadhara,**
**Visakhapatnam.**
**Cell No: 9440787578.**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, భీమునిపట్నం**
**O.S.No.171/2018 E.P.No.27/2019**

**బిట్వీన్**
**1.వై.వి.ఎల్.నరసింహమూర్తి**
**2.వై.భానుమతి ...డిక్రీ హోల్డర్సు**
**మరియు**
**సి.హెచ్.భారతి ...జడ్జిమెంటు డెట్టారు**
**To**
**సి.హెచ్.భారతి W/o.సి.హెచ్.ఎస్.పద్మాకర్**
**డోర్.నెంబరు 9-118, నల్ల క్వారీ కాలనీ, పెందుర్తి పోస్టు**
**విశాఖపట్నం - 531 173.**

పైన చూపబడిన డిక్రీ హోల్డర్సు పై కోర్టులో E.P.No.27/2019 దాఖలు చేసిరి. వారి ఆస్తి పెందుర్తిలో డోర్ నెం: 17-39/1 గల బిల్డింగులో రూమ్ 1&2 షాపులు, లాక్ బ్రేకు మరియు ఓపెన్ చేసి ఒకవేళ అందులో ఏమైనా మీ సామానులు ఉన్న ఎడల వాటిని జప్తు చేసి కోర్టు వేలంలో అమ్మించి వారికి రావలసిన, అద్దె, కరెంటు ఛార్జీలు, కోర్టు ఖర్చులు వగైరా పేమెంటు చేయమని, తదుపరి ఆ రెండు షాపు రూములు తమకు అప్పగించమని కోరినారు. మీకు యీ విషయంలో చాలా నోటీసులు కోర్టు వారు పంపించినారు. మీరు అచ్చుటలేరని నోటీసులు తిరిగి వచ్చినది. కావున ఈ ప్రకటనను, నోటీసుగా భావించి, పై కోర్టులో **తే 23-01-2020న ఉదయం 10-30 గంటలకు** మీరు స్వయంగా కాని, మీ వల్ల అధారిటీ పుచ్చుకున్న వకీలు గారు కాని హాజరై మీ జవాబు దాఖలు చేసుకొనవలయును. లేనిఎడల పై E.P.27/2019, మీ పరోక్షంలో తీర్మానం చేయబడును.

**(కోర్టు వారి అనుమతితో)**

**వై.వి.ఎల్.నరసింహమూర్తి**
**T.శ్రీనివాసరావు,**
**న్యాయవాదులు**
**డోర్ నెం: 1-211, Susarla Colony,**
**గోపాలపట్నం పోస్టు**
**విశాఖపట్నం-530027**
**సెల్ నెం: 9247146643**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, భీమునిపట్నం**
**O.S.No.139/2017 E.P.No.26/2019**

**బిట్వీన్**
**1.సి.హెచ్.సత్యనారాయణమూర్తి ...డిక్రీ హోల్డర్**
**మరియు**
**ఆర్.లక్ష్మి ...జడ్జిమెంటు డెట్టారు**
**To**
**ఆర్.లక్ష్మి, W/o. ఆర్.ప్రభాకరరావు**
**ప్లాటు నెం.502, బాలాజీ రెసిడెన్సీ**
**డోర్.నెం.24/232/21, 4th ఫ్లోర్, సింహపురి లే అవుటు,**
**వేపగుంట పోస్టు, విశాఖపట్నం-530047.**

పైన తెలిపిన డిక్రీ హోల్డరు, పైన చెప్పబడిన కోర్టులో 17-11-2018న కోర్టు వారి వల్ల జప్తు కాబడి, డిక్రీ హోల్డరు స్వాధీనములో ఉంచిన, మీ సామాను, కోర్టు వేలంలో అమ్మివేసి, తనకు రావలసిన అద్దె, కరెంటు, మెయింటినెన్సు ఛార్జీలు నిమిత్తం పేమెంటు చేయమని కోరుచూ E.P.No.26/2019 దాఖలు చేసిరి. మీకు కోర్టు వారూ చాలాసార్లు దీనిమీద, నోటీసులు పంపించినారు. మీరు అచ్చుటలేరని నోటీసులు తిరిగి వచ్చినాయి. కావున యీ ప్రకటను నోటీసుగా భావించి, పై కోర్టులో **తే.23-01-2020న ఉదయం 10.30 గంటలకు,** మీరు స్వయంగా కాని, మీ వల్ల అధారిటీ పొందిన వకీలుగారు కాని హాజరై జవాబు దాఖలు చేసుకొనవలయును. లేనియెడల E.P.No.26/2019, మీ పరోక్షములో తీర్మానం చేయబడును.

**(కోర్టు వారి అనుమతితో)**

**వై.వి.ఎల్.నరసింహమూర్తి**
**T.శ్రీనివాసరావు,**
**న్యాయవాదులు**
**డోర్ నెం: 1-211, Susarla Colony,**
**గోపాలపట్నం పోస్టు**
**విశాఖపట్నం-530027**
**సెల్ నెం: 9247146643**

# అప్పన్న తులసీ దళం నిమిత్తం 50 వేలు విరాళం



సింహాచలం : భక్తుల కొంగు బంగారం సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ కి చెందిన క్రాంతిరెడ్డి అనే స్వామి భక్తుడు 50 వేల రూపాయలు విరాళం ను స్వామి వారికి రెండు తులసీ దళంలు గాను సమర్పించారు ఈ చెక్ ను మంగళ వారం నాడు ఆయన కుటుంబ సభ్యులు సమేతంగా ఆలయ అధికారులు కు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# అడ్డూరులో ఉత్సాహంగా వైసీపీ వన సమారాధన



వన మహోత్సవంలో మాట్లాడుతున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : మండలంలోని అడ్డూరు గ్రామ శివారు మజ్జిగౌరమ్మ తల్లి ఆలయంలో వైసీపీ రూరల్ ప్రాంత వనసమారాధన మంగళవారం ఉత్సాహంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యలపై ఎప్పటికప్పుడు సంబంధిత ఉన్నతాధికారులకు వివరించి వారిని పరిష్కరించేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ మరింత పటిష్టానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నార. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రవికుమార్, ఎండివో దుర్గాశ్యామ్ సుందర్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయితీరాజ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, శ్రీకాంత్, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, అల్లం రామ అప్పారావు, శరగడం నాగేష్, వివిధ గ్రామాలకు చెందిన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కలపాకలో స్పందన కౌంటర్ ప్రారంభం




పరవాడ : పరవాడ మండలము కలపాక గ్రామంలో మంగళ వారము స్పందన కౌంటర్ ను ప్రారంభించారు. స్దానిక పంచాయితీ కార్యదర్శి యమ్ శుభాష్ ముఖ్యఅతిథిగా హజరై అయన చేతులుమీదగా ఈస్పందన కౌంటర్ నుప్రారంభించి నవశకము ప్లేక్సీను ఏర్పాటు చేశారు. అనంతరము పంచాయితీ కార్యదర్శి శుభాష్ మాట్లడుతూ ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే ఈస్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసుకోవచ్చు అని, ప్రజా సమస్యలు ఫిర్యాదులు మరియు పరిష్కరవేదికగా ఈస్పందన అనే కార్యక్రమం పరిష్కరవేదికగా ఉపయోగపడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో ప్రజా దర్బార్



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మంగళవారం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ మంగళవారంప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడుతున్న ప్రజాదర్బార్ ప్రోగ్రామ్ 15, 31, 44వార్డులకు సంబంధించిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆకాంక్షతో ఏదైనా అత్యవసర సమస్య ఎదురైతే తక్షణమే సమస్యల వద్దకు వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను క్లియర్ చేస్తున్నారు. మంగళవారం ప్రోగ్రామ్ లో ప్రధానంగా చాకలిపేట, రైల్వే న్యూ కాలనీ లో కమ్యూనిటీ హాల్ సచివాలయానికి ఇవ్వకుండా మినహాయింపు కొరకు శ్రీ గణేష్ రజక సమాఖ్య సంఘం నాయకులు, 27వార్డ్ గొల్లల పాలెం లో ఆర్. టి క్లబ్ నిర్మాణం పూర్తిచేయాలని యాదవ సంఘం నాయకులు కోరిన మేరకు వెంటనే జీవీఎంసీ కమిషనర్ సృజన మేడం గారితో మాట్లాడటం తదుపరి న్యాయం చేయాలని కోరారు. మరియు కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రోగ్రామ్ నకు 15వార్డ్ ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వార్డ్ ప్రెసిడెంట్ నున్న నాగేంద్ర, 44వార్డ్ ప్రెసిడెంట్ ఈరోతి చిన్ని కుమార్, కొల్లి రమేష్, రామకృష్ణ, దేవి, రమేష్, శివ ప్రసాద్, వాసు, రాంకిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్ట్ బాలలకు నూతన వస్త్రాలు పంపిణీ

భీమునిపట్నం : రాధిక షాపింగ్ మాల్ అధినేత కొప్పల కోటి, సతీమణి కొప్పల అనూష మన కుటుంబం చారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు స్నాక్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆమె చేస్తున్న సేవలు గమనించి ఆ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న నాగేశ్వరరావు , దీన, మధు , సుభద్ర క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మన కుటుంబం చారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లలందరికీ 20000/- విలువ చేసే నూతన వస్త్రాలు అందజేయడమే కాకుండా భోజనము ఏర్పాటు చేసినందుకు వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.



## తాండవ నదిలో ఆలయ నిర్మాణం ఆపాలని ఏఎస్పీకి ఫిర్యాదు

నాతవరం : మండలంలోని గుమ్మిడుగొండ వద్ద తాండవ నదిలో దేవాలయం నిర్మాణాన్ని నిలుపుదల చేయాలంటూ హైకోర్టు ఆదేశించినా కొందరు బేఖాతరు చేసి పనులు చేపడుతున్నారని మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ తదితరులు నర్సీపట్నం ఏఎస్పీ వై.రిషాంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. నదిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్టు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోయిందన్నారు. దీంతో తాము హైకోర్టును ఆశ్రయించగా, ఈ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు.

## జనవరి నుంచి సచివాలయాల్లోనే స్పందన

కోటవురట్ల : జనవరి ఒకటి నుంచి స్పందన కార్యక్రమాన్ని ప్రతీ సచివాలయంలో నిర్వహించాలని ఎంపిడిఒ సువర్ణరాజు ఆదేశించారు. కోటవురట్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన పంచాయతీ సచివాలయ సహాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సచివాలయానికి కంప్యూటర్లు అందిస్తామన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదు స్వీకరించి, పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## చేనేత హస్తకళా ప్రదర్శన,అమ్మకం

అమలాపురం : అమలాపురం లో స్థానిక ఎర్రవంతెన వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ప్రదేశంలో రాయల్ క్రాఫ్ట్ బజార్ చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభిచబడింది. దీనిలో మహిళలకు, పురుషులకు మరియు చిన్న పిల్లలకు సంబంధించిన సరికొత్త వెరైటీస్ లబించనున్నాయి. కళంకారి సారీస్, లేడీస్ టాఫ్ స్కట్స్ 1గ్రామ్ గోల్డ్ జ్యూలరీ, లేడీస్ డ్రస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, లేడీస్ చెప్పల్స్, ఖాదీ షర్ట్స్, బెంగాలీ సారీస్, మైసూర్ పెయింటింగ్స్, నాగాలాండ్ డ్రై ప్రవర్స్ మరియు మరెన్నో మనస్సుకు నచ్చిన ఐటమ్స్ తో పాటు నెలరోజులు జరగనున్న. ఉచిత పార్కింగ్ మరియు ప్రవేశం కలదని నిర్వాహకులు తెలిపారు.

## గుండెపోటుతో మధ్యాహ్న భోజన పధక కార్మికురాలు మృతి

చోడవరం: మండలంలోని గంధవరం ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పధకం కార్మికురాలుగా పనిచేస్తున్న అచ్చియమ్మ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలు భర్త ఇటీవల 5 నెలల క్రితం మృతి చెందగా, తక్కువ వ్యవధిలోనే ఆమె మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. వరలక్ష్మి 2003 నుంచి భోజన పధక కార్మికురాలిగా పనిచేస్తుంది. మృతురాలు కుటుంబీకులను ఎండిఎం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి, కార్మికులు చినతల్లి, అమీనా రూపా, అప్పలనర్సమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో క్రిస్మస్ వేడుకలు



నర్సీపట్నం. : అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు కార్యకర్తలు నిర్వహించారు. నర్సీపట్నం ప్రాజెక్టు పరిధిలోని వేములపూడి సెక్టార్లో ఆశాజ్యోతి తన అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారితో కలిసి కేక్ కట్ చేసి కొవ్వొత్తులను వెలిగించి చిన్నారులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయనతో పాటు స్థానికులు కూడా పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంలో వీలినము చేస్తున్న పక్రియ సందర్భంగా వినతిపత్రము అందజేత

బీమునిపట్నం : భీమిలి మండల రెవెన్యూ ఆఫీసు దగ్గర మీ సేవ నిర్వాహకులు గ్రామ సచివాలయంలో వీలినము చేస్తున్న పక్రియ సందర్భంగా నిరసనలు మరియు స్థానిక అదికారులు కు వినతి పత్రము అందజేసినారు. వారి యొక్క డిమాండ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా కోరడమైనది లక్షలు రూపాయల అప్పు చేసి సరైన ఆదాయం రాక చాల, చాలని కమీషన్ తో జీవనము సాగిస్తున్నారు, మేము పదమూడు సంవత్సరాలు నుండి ప్రజలకు ,ప్రభుత్వం నకు వారధి లాగ వున్నాము ఈ నిర్ణయం వలనా మాకు చాలా గందరగోళం గా వుంది ఇప్పటికైనా ప్రభుత్వము తమ వైఖరిని మార్చుకొని మీ సేవా నిర్వాహకులు నూ ఆదుకోవాలని ,ఉపాది కలిపించవలసినదిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో బీమిలి మండలం రూరల్ మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# అర్హులకు న్యాయం చేయండి

## జనసేన నియోజకవర్గ నాయకుడు రాజాన వీరసూర్యచంద్ర



ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జనసేన నాయకులు

నర్సీపట్నం : ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివక్ష లేకుండా అందజేయాలని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీరసూర్యచంద్ర కోరారు. మంగళవారం నర్సీపట్నం నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మి శివజ్యోతిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీలతో పని లేకుండా కులం, మతం ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రకటనలు చేస్తుంటే స్థానిక నాయకులు మాత్రం పథకాలు అమలు చేయడంలో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ కార్యదర్శులు గ్రామ వాలంటీర్లతో వివరాలు సేకరణ చేయిస్తున్నారన్నారు. కేవలం వైసిపికి చెందిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించి వారి పేర్లు మాత్రమే పంచాయతీలో ప్రదర్శించే జాబితాలలో ఉంటున్నాయన్నారు. ఇటీవల గ్రామాల్లో ఇళ్ల స్థలాల జాబితాలో ఇదే వెల్లడైందన్నారు. ఇళ్లు ఇప్పటికే నిర్మించుకొని ఉంటున్న వారి పేర్లే అధికంగా ఉన్నాయన్నారు. సేకరణ చేసేటప్పుడు స్థానిక నాయకులు పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు వారికి నచ్చిన వారి పేర్లు మాత్రమే జాబితాలో ఉండేలా కీలక భూమిక పోషిస్తున్నారని ఆరోపించారు. వీటిపై విచారణ చేసి అర్హులైన వారికి పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసాకు సంబంధించి భూములున్న వారికి నగదు పడకపోగా భూములు లేని వారికి బ్యాంకు ఖాతాలో నగదు జమ అయిందన్నారు. ఇలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలన్నారు. నిజమైన రైతులు నష్టపోయారని రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో అధికారులు చొరవ చూపించాలని కోరారు. ఉల్లి ధర ఇప్పటికే అలాగే ఉండటం వలన పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రూ.25 రూపాయలకు సబ్సిడీపై ప్రతీ గ్రామంలో రేషన్ డిపోల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నం ప్రాథమిక పాఠశాల(తురకబడి)లో కొన్ని గదులను వార్డు సచివాలయాలుగా మార్చాలన్న నిర్ణయిస్తున్నారని, దీన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చక్రవర్తి, అద్దేపల్లి గణేష్, మారిశెట్టి రాజా, కొప్పాక కళ్యాణ్, గుడివాడ కృష్ణ, గూడెపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

# అవంతీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




భీమునిపట్నం : తగరపువలస అవంతీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అంతర పాలిటెక్నిక్ కళాశాల ఆటలపోటీలు ఈనెల 14 నుండి 21 వరకు జరిగాయి.ఈ పోటీలలో అవంతీ పాలిటెక్నిక్ కళాశాల లో రెండవ సంవత్సరం చదువుచున్న విద్యార్థినిలకు రిలే పరుగు పందెం లో రెండవ స్థానం, కబాడీ పోటీలలో విద్యార్థులకు రెండవ స్థానం, వందమీటర్ల పరుగు పందెం లో రెండవ సంవత్సరం విద్యార్థిని తనూ జకు రెండవ స్థానం, నాలుగు వందల మీటర్ల పరుగు పందెం లో మొదటి సంవత్సరం విధ్యార్థిని ఎస్ పి దీపక్ కు రెండవ స్థానం కైవసం చేసు కున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎన్ వి గణేష్ తెలియజేశారు. ఈ సంద ర్భంగా వ్యాయామ ఉపాధ్యా యులు కె.స్వాతి,కోటి లు మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర,జాతీయ స్థాయి లో తగిన ప్రతిభను ప్రదర్శన చేయడానికి తగిన శిక్షణ అంద జేస్తు న్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక ,మేనేజింగ్ డైరెక్టర్ ఐ. శ్రవణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గణేష్, డైరెక్టర్ లు కె. చంద్రశేఖర్, ఎస్. రాఘవరావు పాల్గొన్నారు.

# పబ్లిక్ కొళాయిల ప్లాట్ ఫారమ్స్‌ను వెంటనే పునరుద్ధరించాలి

భీమునిపట్నం: శిధిలమైన పబ్లిక్ కొళాయిల ప్లాట్ ఫారమ్స్ ను వెంటనే పునరుద్ధరణ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జోనల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు కు సిపిఎం కార్యదర్శి రవ్వ నర్సింగరావు, నాయకులు ఎస్.అప్పలనాయుడు లు వినతిపత్రం అందజేశారు. భీమిలి జోనల్ పరిధిలో ఉన్న చిట్టివలస జ్యూట్ మిల్ క్వార్టర్స్ లో ఉన్న పబ్లిక్ కొళాయిల యొక్క ప్లాట్ ఫారమ్స్ శిధిలమై పోవడం వలన మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

వెంటనే వాటిని పునరుద్ధరణ చేయాలని ఆ వినతిపత్రం లో వారు కోరారు.

# ఘంటసాల 97వ సినీ సంగీత ఉత్సవాలు




విశాఖపట్నం : ఆల్ ఫ్రెండ్స్ మ్యూజిక్ అకాడమీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రేమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘంటసాల 97వ సినీ సంగీత ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి భూపతి రావు ఎంవీఆర్ నాగేశ్వ రావు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మూడో రోజు కార్యక్రమానికి కేజీహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ ముఖ్య అతిథిగా హాజరై ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో పెద్ద నటులు ఘంటసాల గళ మాధుర్యమ్ తో కీర్తిని చాటుకున్నారని ఆయన పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, సంఘసేవకులు కొణతాల రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రుద్ర ప్రసాద్, ప్రముఖ గాయకులు ఫణి భూషణ్, మాధవరావు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘంటసాల కీర్తిని ప్రశంసించారు. గాయకులు అమ్మాజీ రావు, వెంకట్, ఎంవీఆర్ నాగేశ్వరరావు, భూపతి,ఉమా ప్రియ,భాగ్యలక్ష్మి,రాధా రాణీ,రమేష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు..



కంచరపాలెం : విశాఖ కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన పోలీసులు. ఏజెన్సీ ప్రాంతం నుండి బీహార్ మహారాష్ట్ర కు గంజాయిని సప్లై చేస్తున్న తొమ్మిది మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ కంచరపాలెం పోలీసులు వారి వద్ద నుండి 44 కేజీల గంజాయి ఉన్న మూడు బ్యాగ్ లను స్వాధీనం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కంచరపాలెం సిఐ కృష్ణారావు తెలియజేశారు.

# సింహాచలం దేవస్థానం సహకారంతో వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమం






సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారి సహకారంతో దేవస్థానం ఈఓ ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సింహాద్రి మఠం వారు వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి దేవస్థానం ఈఓ ముఖ్య అతిథిగా హాజరై తొలి పావంచవద్ద నుండి స్వామి వారి పూలతోట వరకు మొక్కలు పట్టుకొని నృసింహ స్వాములు తో పాదయాత్ర చేశారు అనంతరం చామంతి గులాబీ తులసి సుమారు 200 మొక్కలను పూలతోటలో అందరూ నాటారు. అనంతరం ఈఓ మాట్లాడుతూ ప్రతివక్కరు తమ ఇంటివద్ద ఏదో వక ఫల పుష్ప మొక్కలు నాటి వాటిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ పులి రాంబాబు ఉప ప్రధాన అర్చకులు సీతారామ ఆచార్యులు సింహాద్రి మఠం గురుస్వామిలు నృసింహ స్వాములు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కొయ్యూరు మంప మధ్యలో వంతెనలకు శంకుస్థాపన



కొయ్యూరు : కొయ్యూరు మండలంలో కొయ్యూరు నుండి మంప గ్రామానికి మధ్యలో గల రెండు వంతెనలకు, కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయి. మంగళవారం వైఎస్ఆర్ సీపీ నాయకులు బడుగు రమేష్ వంతెనల పనులకు శంకుస్థాపన చేశారు. కొయ్యూరు నుండి మంప గ్రామాలను అనుకొని సుమారు 15 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల ప్రజలు నిత్యం మండల కేంద్రానికి వస్తూ ఉంటారు. వంతెనలు మరమ్మతులకు గురవ్వడంతో చాలా ఇబ్బందులు పడేవారు అని, ఎన్నో సార్లు అధి కారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందని స్థాని కులు తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే వాగులు ఉధృతంగా ప్రవహిం చడంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడేవారని, ఎట్టకేలకు వంతెన పనులు ప్రారంభించడంతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, బాలయ్య, గొకిరి చిన్నారావ్, నడి పోయా, ఆరిమెల కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ పండుగ సందర్భంగా మంగళవారం వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆంధ్రా యూనివర్సిటీ ఆల్ 28 డేస్ ఎంప్లాయిస్‌తో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీస్తు జన్మదినమైన ఈ క్రిస్మస్ మాసంలో నెలరోజుల ముందు నుంచే పండుగ వాతావరణం ఉంటుందని, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పండుగలో పాల్గొంటారని అన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఒక్కరు జీవితాల్లో సంతోషం నింపాలని, ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెద జల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 28 డేస్ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి పై చొరవ చూపండి

## మంత్రి బొత్స సత్యనారాయణకి కె.కె.రాజు వినతి



కంచరపాలెం : ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి పై చొరవ చూపాలని కోరుతు ఉత్తర నియోజక సమన్వయ కర్త కె.కె.రాజు మంగళవారం ఉదయం వి.ఎం ఆర్ డి కార్యాలయంలో కలిసి మంత్రి బొత్స సత్యనారాయణ కి వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు నియోజక వర్గం పరిది లో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పలు అబివృద్ధి పనులతో పాటుగా మౌలిక వసతుల కల్పనకు సంబందించి మంత్రి బొత్స సత్యనారాయణ కు వివరించారు. ఈ విషయం పై మంత్రి బొత్స సత్య నారాయణ స్పందించి అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా నియోజక వర్గం పరిధిలో అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తియేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు కె.కె.రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.



కృష్ణా జిల్లా భూపాలపల్లి మండలం వీరవల్లి గ్రామంలో లైవ్ స్టాక్ సెమిన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. చిత్రం లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, పశుసంవర్ధక శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ, శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జి మంత్రి కొడాలి నాని, ఇతర అధికారులు ఉన్నారు.

# పెన్షన్‌ల తొలగింపు అన్యాయం

## జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం



అనకాపల్లి: వివిధ కారణాలు సాకుగా చూపుతూ రాష్ట్రం లో పెన్షన్ లు తొలగించడం అన్యాయం అని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం జగన్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పాదయాత్రలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ముఖ్యమంత్రి కాగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తరహాలో నే నవ రత్నాల కు పరిధి విధిస్తూ లబ్దిదారుల సంఖ్యను కుదించడం చేస్తున్నారని ఇదే తరహాలో వెళ్తే చంద్ర బాబు కు పట్టిన గతే జగన్ కు పడుతుందని హెచ్చరించారు. 300 యూనిట్ లు కరెంట్ బిల్లు దాటితే పెన్షన్ లు తొలగించడం తుగ్లక్ చర్య గా అభివర్ణించారు. అమ్మ వొడి పథకానికి ఇంట్లో ఒకరికి మాత్రమే వర్తింప చేశారని కౌలు రైతులు 5 లక్షల మంది ఉంటే కేవలం 1.50 మంది కి మాత్రమే భరోసా కల్పించారు అని విమర్శించారు. ఆటో డ్రైవర్ ల కు కూడ తీవ్రమైన అన్యాయం చేశారని, సొంత ఆటో ఉన్న వారికి పది వేలు జమ చేశారు అని మరి అద్దెకు ఆటో లు నడుపుతూ రోజు అద్దె లు కట్ట లేక కుటుంబాలు పోషించు కో లేక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి సంగతి ఏంటని ప్రశ్నించారు. జనరంజక పాలన అందిస్తారని ఆశించిన ప్రజలకు జన హింస పాలన జగన్ను చూపిస్తున్నాడని ఎద్దేవా చేశారు.

# నేడు రక్తధాన శిభిరం




అనకాపల్లి: బుధవారం క్రిస్‌మస్ సందర్భంగా క్రీస్తుసంఘం ట్రస్ట్ నిర్వహించే రక్తధాన శిభిరాన్ని జయప్రదం చేయాలని, సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి విజ్ఞప్తిచేసారు. ఈమేరకు రాజీవ్ గాంధి ఇండోర్ స్టేడియం వద్ద ఉన్న, చర్చ్‌లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం కోరిబిల్లి పరి మాట్లాడుతూ రక్తధానం చేసి, మరొకరికి ప్రాణదానం చేయాలని, విజ్ఞప్తి చేసారు. ఉదయం 10 గంటల నుండి రక్తదాన శిభిరం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ నిర్వాహకులు సర్వేజన ఐక్యవేదిక ప్రతినిధులు, పంద్రాన తిమోతి, ఆవాల శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యా సంస్థలో క్రిస్మస్ వేడుకలు



విశాఖపట్నం: స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బ ంది పాల్గొన్నారు. విద్యార్థులు ప్రార్ధనలు నిర్వహించి పాటలు పాడారు. క్రిస్మస్ తాత, దేవదూతలు, మరియమ్మ తదితర వేషధారణ లతో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఉపాధ్యా యులు క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్మించిన పశువుల పాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గ అభివృద్ధిపై చొరవ చూపండి

## మంత్రి బొత్స సత్యనారాయణకి కెకె రాజు వినతి



కంచరపాలెం: ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి పై చొరవ చూపాలని కోరుతు ఉత్తర నియోజక సమన్వయ కర్త కెకె రాజు మంగళవారం ఉదయం వి. ఎం ఆర్ డి కార్యాలయంలో కలిసి మంత్రి బొత్స సత్యనారాయణకి వినతి పత్రం సమర్పించారు.

ఈమేరకు నియోజక వర్గం పరిది లో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు పలు అబివృద్ధి పనులతో పాటుగా మౌలిక వసతుల కల్పనకు సంబందించి మంత్రి బొత్స సత్యనారాయణ కు వివరించారు. ఈ విషయం పై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించి అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా నియోజక వర్గం పరిధిలో అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తియేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు కె కె రాజు ఒక ప్రకటన లో తెలియజేసారు.

# వెంకన్నకళ్యాణం చూతమురారండి

అమలాపురం ; స్ధానిక గోల్లడుడెం బైపాస్ రోడ్డులోని ఆశోక్ నగర్ సమీపం ప్రాగణంలో శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈకళ్యాణన మహోత్సం తిలకించడానికిపట్టణానికి చెందిన, మహిళలు,భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

ఈకార్యక్రమంలో పట్టణానికి చెందిన వ్యాపారవేత్త లక్కింశెట్టి సత్యనారాయణ మూర్తి, దంపతులు,కోకా రాంబాబు,గణేష్ కుమార్,రాజేష్ రుమార్,యం.శ్రీ మన్నారా యణలు పాల్గొన్నారు.

# విప్లవ చరిత్రలో చేగువేరా స్పూర్తిదాయకం



కాకినాడ: ప్రపంచ విప్లవ చరిత్రలో చేగువేర స్పూర్తిదాయకుడనిప్రముఖ విప్లవ సినీనటులు ఆర్.నారాయణమూర్తి అన్నారు.ప్రముఖ కవి ర్యాలి ప్రసాద్ రచించిన చేగువేరా దీర్ఘకవిత ఆవిష్కరణ సభ ఆదిత్య మహిళా కళాశాల ప్రాంగణంలో జరిగింది.ఈసందర్భంగా నారాయణ మూర్తి మాట్లాడుతూ చేగువేరా జీవన రేఖల్ని ర్యాలి ప్రసాద్ కవితాత్మకంగా వివరించారని ,ప్రసాద్ కవితా వైభవాన్ని వివరించారు.అనంతరం ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ చేగువేరా వంటి నాయకులు స్పూర్తి ఈనాటి తరానికి అవసరమని, ప్రపంచ స్వేచ్ఛకోసం పోరడిన వ్యక్తుల చరిత్రను ఈ తరానికి అందిస్తున్న ర్యాలి ప్రసాద్ వంటి కవులు ప్రస్తుతం అవసరమన్నారు.పుస్తకాన్ని సమీక్షిస్తు ప్రముఖ కవి సుంకర గోపాలయ్య ర్యాలి ప్రసాద్ కవిత్వం సమాజ స్థాపన దిశగా ఎందరికో అభిలాషా కలిగిస్తుందని అన్నారు.మరో సమీక్షకులు మహ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ ర్యాలి ప్రసాద్ కవిత్వంలోని విశిష్టితను వివరించారు. ఈకర్యాక్రమంలో ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులు తాటిపాక మధు,డా.కె.వెంట్రావు, కె.శంకరరావు,డా.బియివిఎల్.నాయుడు,కరుణత దితరులు తమ అభిప్రాయాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గనారా, మాకినీడి సూర్యభాస్కర్, మేడిశెట్టి శ్రీరాములు ఆలపించిన గీతాలు సభికులను అలరించాయి.

# చూశారా... విశాఖ...? చిత్రం టైటిల్ ఆవిష్కరణ



విశాఖపట్నం: నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి సమర్పణలో... విడుదలయి అత్యంత ప్రజాదరణ పొందిన... ప్రపంచవ్యాప్తంగా విశాఖ అందాలు... ప్రపంచ పర్యాటకులలకు చేసిన చిత్రం చూశారా... విశాఖ...? రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక అవార్డులు పొందిన .... పర్యాటకుల ప్రశంసలు పొందిన ...ఈ చిత్రాన్ని న్యూ లో విడుదల చేస్తున్నట్టు దానికి సంబంధించిన టైటిల్ ఆవిష్కరణ జనవరి 1న నూతన సంవత్సరం కానుకగా కేరళలోని శబరిమల అయ్యప్ప సన్నిధి లో .... అత్యంత వైభవంగా ఆవిష్కరిస్తున్న మని ... సంస్థ అధినేత మరియు చిత్ర దర్శకుడు శ్రీ ఆర్. మణి భూషణ్ కుమార్ గారు ఈ సందర్భంగా తెలియ జేశారు...

ఈ చిత్రాన్ని న్యూ ఫార్మేట్లో... హై క్వాలిటీ తో... అందమైన మెమరీ కార్డు లో పర్యాటకుల కు అందజేయుటకు రంగం సిద్ధం చేశామని... న్యూ చూశారా... విశాఖ...? చిత్రం త్వరలో విడుదల చేస్తున్నామని... విశాఖ పర్యాటక ఖ్యాతి నలుదిశలా వ్యాప్తి చేయాలని ఉద్దేశ్యంతో... ఈ కార్యక్రమాన్ని... ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శబరిమలలో శ్రీ శ్రీ శ్రీ స్వామి అయ్యప్ప సన్నిధానం లో ఆవిష్కరణ జరుగుతుందని... పర్యాటక హెల్ప్లైన్ కు ఫోన్ చేసి 9848418582 స్వమాచారం పొందవచ్చు అని తెలియజేశారు.

# అమలాపురంలో మూడురోజులపాటు ద్యానోత్సవాలు



అమలాపురం ; అమలాపురం పట్టణంలోని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆద్వర్యంలో శ్రీరామచంద్ర మిషన్ పర్యవేక్షణలో శ్రీవాసవికన్యాకాపరమేశ్వరి దేవాలయ ఫంక్షన్‌హాలు లో ఈనెల 26,27,28 తేదిలలో 3రోజులపాటు ఉచిత ద్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అరవ రాజశేఖర్ విలేకర్ల సమావేశంలో తెలిపారు.

ఈశిక్షణా లో రోజు 3బాగాలు ఉదయం 7.30నుంచి 9తంటలవరకూ,మధ్యాహానం 2గంటల నుంచి3.30వరకూ సాయింత్రం 5.30 నుండి7 గంటల వరకూ శిక్షణా తరగతులు జరుగు నన్నారు.

ఈశిక్షణకు 15సంవత్సరాలు పైబడినవారు ఎవరైన హాజరు కావచ్చాన్నారు. ఈకార్యక్రమం లోనె. సురేష్‌కుమార్,అప్పారి వెంకన్న,పళ్ళగోళ్ళ రాజా,బాలకృష్ణ లు ఉన్నారు.

# 25న పడాలకు గోదావరిమాత-2019 పురస్కారం



రాజమహేంద్రవరం: అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావుకు రుద్రరాజు ఫౌండేషన్ 22వ వార్షికోత్సవ సందర్భంగా ప్రతీ ఏడాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చే గోదావరి మాత-2019 పురస్కారాన్ని ఈనెల 25వ తేదీ (బుధవారం) మధ్యాహ్నం 3 గం॥లకు పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలోని శ్రీకన్యకా పరమేశ్వరీ వర్తక సంఘ భవనంలో జరిగే కార్యక్రమంలో ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయ్ జయంతిని పురస్కరించుకొని అందజేస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జాతీయ కోశాధికారి బళ్ళా శ్రీనివాస్ (మయూరి శ్రీను) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అల్లూరి చరిత్రలో ఎన్నో వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చి అల్లూరి చరిత్రపై పరిశోధన జరిపినందుకుగాను పడాలకు పురస్కారాన్ని అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



కాకినాడ: ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆసరాజిల్లా అధ్యక్షులు రెడ్డి విజయ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పి.ఆర్‌ఆర్‌వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి ధనకృష్ణరావు అధ్యక్షతన ఆసరా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డి విజయ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వినియోగదారుల హక్కులుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారులు తమ కేసులు స్వయంగా వారే వేసుకోవచ్చని లేదా ఆసరా సంస్థ వారు ఉచితంగా సేవలు అందిస్తారని చెప్పారుప్రతి కొనుగోలుపై బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా పాల్గొన్న మాణిక్‌రెడ్డి సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వినియోగ దారుల హక్కులపై అవగాహన కలిగివుండాలి అని ఏదైనా వస్తువు కొన్న తర్వాత పాడైన లేక మోసపోయిన అమ్మిన అమ్మిన వారిపై వినియోగదారుల ఫోరమ్‌లో పిర్యాదు చేసి తగిన న్యాయం పొందవచ్చని చెప్పారు ,ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ అధికారులు పి వి శివ ప్రసాద్ , నిరంజన్ పర్యవేక్షిచారు.

# ఆదిత్య విద్యార్థుల విజయకేతనం

గోపాలపట్నం: ఆదిత్య డిగ్రీ కళాశాల, గోపాలపట్నం విద్యార్థులు ప్రిజమ్ కళాశాల వారు నిర్వహించిన వర్ణహేల 2019 లో పాల్గొని అనేక బహుమతులను కైవసం చేసుకొని ఆదిత్య కళాశాల విద్యార్థుల సత్తాను మరోమారు చాటి చెప్పారు.

ఇనోవేటివ్ ట్రేడ్ (వినూత్న పంథాలో వర్తకం) అను అంశం నందు బి.బి.ఏ విద్యార్థులు జి. మౌనిక, టి. వైష్ణవి, టి. నగేష్, ఆర్. సాయి చరణ్, పృధ్వీరాజ్ ప్రధమ బహుమతిని గెలుచుకున్నారు. న్యూజనరేషన్ కంప్యూటింగ్ అను అంశము నందు ఎన్. భావన, లైలా నజ్వాన్, పి. యోజిత, సాయి సుధీర్, ఎస్. హరికిరణ్ ప్రధమ బహుమతిని మరియు బి.సి.ఎ విద్యార్థులు జె రామ్ రాకేష్, సి.హెచ్. అర్జున్, పి. గణేష్, బి.సాయి నితిన్, సాయి దినేష్ ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ కె. మురళీ మోహన్ రావు గారు అభినందిస్తూ ఇటువంటి పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులు తమ మేధస్సును వ్యక్తపరచడానికి ఇవి సోపానాలు అని తెలియజేశారు. ప్రతీ విద్యార్థులు పోటీలలో పాల్గొనేలా అధ్యాపకులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ శ్రీ ఎన్. కృష్ణ దీపక్ రెడ్డి గారు మరియు అకడమిక్ డైరెక్టర్ శ్రీ బి.యి.వి.ఎల్. నాయుడు గారు అభినందిచారు.





# ఎస్‌ఎస్‌సి ఉత్తీర్ణతలో జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి

## జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్




విశాఖ సిటీ: రానున్న 10వ తరగతి పరీక్షలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పిలుపునిచ్చారు. మంగళవారం వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల వార్షిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు విద్యార్థులను ప్రణాళిక ప్రకారం తీర్చిదిద్దాలని, 100 రోజుల ప్రణాళిక ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుందన్నారు. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసే క్రమంలో కొన్ని జాగ్రత్తలను పాటించాలన్నారు. ముఖ్యంగా గణితంలోని మెళుకువలను నేర్పించినట్లయితే భయం లేకుండా విజ్ఞాన శాస్త్రాల పై ఆసక్తి ఏర్పడుతుందన్నారు. పాత ప్రశ్నపత్రాలను ఆకళింపు చేసుకుంటూ చిన్న చిన్న పరీక్షలను నిర్వహించాలన్నారు. విద్యార్థులు మెరుగైన ఆరోగ్యంతో ఉండే విధంగా పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే విధంగా తర్ఫీదు ఇవ్వాలి అన్నారు. పదవ తరగతిలో 10 కి 10 మార్కులు పొందే విద్యార్థులను గుర్తించి వారికి మరింత శిక్షణ ఇవ్వాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. వారికి సామాన్య పరిజ్ఞానం కల్పిస్తూ వివిధ అంశాలను బోధించాలన్నారు. అన్ని సబ్జెక్టుల లోను విద్యార్థులందరినీ ప్రారంభం నుండి తీర్చిదిద్దుతూ ఉండాలని, వారి ఇబ్బందులకు తగినట్లుగా బోధన ఉండాలన్నారు. విద్యార్థుల ప్రవర్తన పట్ల ఉపాధ్యాయులు వార్డెన్లు అప్రమత్తత గా ఉండి క్రమశిక్షణ తప్పిన వారిని తగినవిధంగా శిక్షించాలి అన్నారు.అధికారులు పాఠశాల హాస్టళ్లను తరచుగా తనిఖీ చేస్తూ ఉండాలని తమ దృష్టికి వచ్చిన లోటుపాట్ల పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులను వసతి గృహాలకు రాత్రిపూట పంపించి విద్యార్థులకు క్లిష్టమైన విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. పబ్లిక్ పరీక్షలను ఎదుర్కొనేందుకు విద్యార్థులకు ప్రత్యేకమైన నోట్స్ లను అందజేయాలన్నారు. అమ్మఒడి నాడు నేడు మధ్యాహ్న భోజన పథకం డిజిటల్ క్లాస్ రూమ్స్ గ్రంథాలయ పఠనం ఆటలు మొక్కల పెంపకం మొదలైన అంశాలలో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల సహాయ కమిషనర్ కె. దానయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున రెడ్డి, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు లోకరక్షకుడు

## క్రీస్తు జననం ప్రపంచశాంతికి మార్గం

## ఉత్తర నియోజకవర్గం నంద సేవకులు సనవల బంగారురాజు



మాధవధారః ఏసు క్రీస్తు అందరి రక్షకుడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉత్తర నియోజకవర్గం నంద సేవకులు సనవల బంగారురాజు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మంగళవారం 39వ వార్డులో గల జాయ్ ఇన్ హాల్స్ నుండే స్కూల్లో పిల్లలతో కేక్ కట్ చేశారు. క్రీస్మస్ శుభాకాంక్షలు తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు పశువుల పాకలో జన్మించారని, భక్తి శ్రద్ధలతో ప్రార్థిస్తే అందరి కోర్కెలు , తీర్చుతారని అన్నారు. ఏసుక్రీస్తు జననం వలన ప్రపంచ శాంతిని కలిగి మానవాళికి మేలు జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు కేకుతో పాటు చాక్లెట్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయ్ ఇన్ హెల్స్ అధ్యక్షుడు గుంపుల శరత్ బాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పప్పల గౌరీశ్వరరావు, బగాది వరబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలా విశాఖ ఉత్సవ్‌ను జరిపించండి

- 28న విశాఖ ఉత్సవ్‌కు హాజరుకానున్న ముఖ్యమంత్రి
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన
- ప్రారంభోత్సవాలు చేయనున్న ముఖ్యమంత్రి
- విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్న సీఎం జగన్
- స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డు విభజన ప్రక్రియ పనులు వేగవంతం కావాలి
- పట్టణ పురపాలకశాఖమంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం: విశాఖనగరంలో డిశంబరు 28వ తేది నుండి జరుగనున్న "విశాఖ ఉత్సవ్" ను ప్రజలందరు ఒక పండుగలా జరిగేటట్లు ఏర్పాటు చేయాలని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి పర్యటనకు కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

మంగళవారం నగర శాసనసభ్యులు అదీప్‌రాజ్, గుడివాడ అమరనాథ్, విఎమ్ఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, జిల్లా కలెక్టరు మరియు జివియంసి స్పెషల్ ఆఫీసర్ వి. వినయ్ చంద్, జివియంసి కమిషనర్ డా.జి.సృజన, విఎమ్ఆర్‌డిఏ కమిషనర్ కోటేశ్వరరావు, ఇతర విభాగాధిపతులతో విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లు ముఖ్యమంత్రిచే పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, వివిధ అంశాలపై విఎమ్ఆర్‌డిఏ కాన్ఫరెన్స్ హాలులో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విశాఖనగరానికి ప్రత్యేక ప్రాధాన్యతను కల్పిస్తున్న దిశగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ నెల 28వ తేదిన శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలలో భాగంగా ముందుగా నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి కైలాసగిరినందు ఏర్పాటు చేసిన 400 కోట్లతో విఎమ్ఆర్‌డిఏ చేపడుతున్న మాస్టర్‌ప్లాన్ రోడ్లు, ప్లాంటోరియం, మల్టీలెవల్ పార్కింగ్, ఇంటిగ్రేటెడ్ మ్యూజియం తదితర పనులను ప్రారంభిస్తారన్నారు. అనంతరం సిటీ సెంట్రల్ పార్కునందు లేజర్ షో ను తిలకిస్తారన్నారు.

అనంతరం జివియంసి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలైన ఎపిడిఆర్‌పి-ఆర్.కె బిచ్ రీ డెవలప్‌మెంటు, నాడు-నేడు పథకంలో (సిఐటిఐఎస్)సోషల్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంటు ఇన్‌స్కూల్స్, ఎడిబి- ముడసర్లోవ రిజర్వాయర్ రిజువనేషన్, పలురోడ్లు కాలువలు, క్రొత్త పైపులైన్లు, క్రీడలు మరియు నగర సుందరీకరణ, కాపులుప్పాడ బయోమైనింగ్, స్మార్ట్ రోడ్లు, స్కాడా మరియు ఎనర్జీ మోటర్స్ పనులకు శంకుస్థాపన, అమృత్ పథకంలో పార్కులు, ఇంటి కుళాయి కనెక్షన్లు, స్మార్ట్ సిటీ-సోలార్ పవర్‌ప్లాంటు పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. అనంతరం ఆర్.కె.బీచ్ నందు విశాఖ ఉత్సవ్ కార్యక్రమంలో వినోద కార్యక్రమాలను తిలకించి ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారన్నారు. ఈ పలు కార్యక్రమాలకు నగరంలో పూర్తి బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు కమిషనర్ మీనాకు సూచించారు. అందుకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పలు ఏర్పాటు చేయాలని, విశాఖ ఉత్సవ్‌లో భాగంగా సిటీ సెంట్రల్ పార్కును ఆనుకుని ఉన్న సర్వీసు రోడ్ నందు నైట్‌ఫుడ్ స్ట్రీట్ వద్ద సిసి కెమెరాలతో పాటు ప్రత్యేకమైన లైట్లను ఏర్పాటు చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.

అనంతరం జరుగునున్న స్థానిక సంస్థలకు సంబంధించి వార్డుల విభజన ప్రక్రియ పనులు త్వరితగితిన పూర్తి చేయాలని, అందుకు అందరు జోనల్ కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా పనిచేసి త్వరగా నివేదికను అందించే ఏర్పాట్లు చేయాలని జివియంసి కమిషనర్‌కు మంత్రి ఆదేశించారు.

విఎమ్ఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుటూ ముఖ్యమంత్రి మొదటిసారిగా విసాఖలో అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన చేస్తున్నారని అందుకు తగిన ఏర్పాట్లను, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లను సిద్ధం చేయాలని విఎమ్ఆర్.డి.ఏ కమిషనర్‌కు వివరించారు.

అనంతరం కలెక్టర్ వి.వినయ్‌చంద్ మాట్లాడుతూ నైట్ ఫుడ్ స్ట్రీట్‌ను అంబేద్కర్ విగ్రహం నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు సర్వీసు రోడ్డులో ఏర్పాటు చేస్తున్నామని, అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, విశాఖ ఉత్సవ్ సజావుగా ఎటువంటి అవాంతరాలు ప్రజలకు కలుగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని మంత్రికి వివరించారు.

అనంతరం జివియంసి కమిషనర్ సృజన మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవం అయిన వెంటనే పనులను కూడా ప్రారంభిస్తామని మంత్రికి వివరించారు. అనంతరం విఎమ్ఆర్‌డిఏ కమిషనర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా సిరిపురం జంక్షన్‌లో మల్టీలెవల్ పార్కింగు 4 వీలర్, 2 వీలర్‌లకు 8 అంతస్తుల నిర్మాణాన్ని చేపడుతున్నామని మంత్రికి వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో నగర శాసనసభ్యులు అదీప్‌రాజు, గుడివాడ అమర్‌నాథ్, పోలీసు కమిషనర్ ఆర్.కె మీనా, డిప్యూటి సి.పి లా అండ్ ఆర్డర్ ఎస్ రంగారెడ్డి, జివియంసి ప్రధాన ఇంజనీరు వెంకటెశ్వర్లు, అందరు జోనల్ కమిషనర్లు, సిటిప్లానర్ ప్రభాకర్, డిసిపి రాంబాబు, ఏసిపిలు, సిఎంఓహెచ్ డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి తదితరులు పాల్గోన్నారు.

# నెలవారీ నేర సమీక్ష సమావేశం

- వివిధ కేసుల్లో దర్యాప్తు నిర్వహణ
- స్పందన ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి
- జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ



విశాఖ క్రైంః జిల్లాలో రిపోర్ట్ అయిన వివిధ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాబూజీ మాట్లాడుతూ ఎక్స్ కాన్విక్ట్ ,బ్యాడ్ క్యారెక్టర్స్, హిస్టరీ షిటర్స్ , జైలు నుండి రిలీజ్ అయిన ఖైదీల వ్యవహార శైలి గమనిస్తుండాలన్నారు. క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ డైల్ 100కు వచ్చు ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులకు ఆదేశించారు . మహిళా మిత్ర సభ్యులుతో ఎస్.హెచ్.ఓ లు తరుచుగా కలుస్తూ గ్రామాలలో మహిళా సమస్యల గురించి తెలుసుకొని వారికి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అధికారులు గ్రామాలు సందర్శించి భాదితులను కలసి వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. ప్రజలు డైల్ 100,112,181, సైబర్ మిత్ర నెంబర్ 9121211100 మరియు జిల్లా పోలీసు వాట్సాప్ 95052 00100 కాల్ చేసి సహాయం పొందాలన్నారు. రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ముందస్తు వ్యూహాలు రచించుకోవాలన్నారు. గ్రామాలు సందర్శించి ముందుస్తుగా సమాచారం సేకరించాలన్నారు . సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ గ్రామాలను గుర్తించి, పాత ఎన్నికల్లో కేసుల్లో ఉన్నవారిని, ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్ లను కౌన్సిలింగ్ చేయడం లేదా బెండోవర్ చేయాలన్నారు. నాటు సారా తయారు రవాణా చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఇచ్చే స్ఫూర్తి అవార్డు అక్టోబర్, నవంబర్ నెలలకు గాను టి.చంద్రశేఖర్ ఎస్సై రావికమతం పి.ఎస్ ఎన్ఫోర్స్మెంట్ కేసులు అత్యధికంగా నమోదు చేసినందుకు గాను (అక్రమ ఇసుక రవాణా ,బెల్ట్ షాప్స్, నాటు సారా, పేకాట తదితర కేసులు) స్ఫూర్తి మెమెంటోతో పాటు రూ. 20,000 నగదు రివార్డును ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అజిత వేజెండ్ల, అదనపు ఎస్.పి పరిపాలన, బి.అచ్యుతరావు, అదనపు ఎస్పి క్రైమ్, ఏఎస్పీ చింతపల్లి, ఎస్.సతీష్ కుమార్, నర్సీపట్నం రీశాంత్ రెడ్డి, డి.ఎస్.పి పాడేరు, రాజ్ కమల్, డీఎస్పీ అనకాపల్లి, శ్రావణి, డి.ఎస్.పి డి.ఎస్.బి, ఎస్. అప్పల నాయుడు, ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి, శ్రీనివాసరావు, ఆర్.పి.ఎల్. శాంతి కుమార్ డిఎస్పి. డిఏఆర్ ఇన్స్పెక్టర్ లు ప్రసాద్, విజయనాథ్ ,రమణ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో వివిధ కేసులు (హత్యలు, ఆస్తి దొంగతనలు, చైన్ స్నాచింగ్ మొదలగు కేసులు ఛేదించిన 33 మంది అధికారులకు నగదు రివార్డ్ లు ఎస్పీ అందజేశారు.

# ఐఆర్‌ఎస్ కృష్ణకిషోర్ సస్పెన్షన్..

- ప్రభుత్వం హద్దులు దాటుతోంది
- జగన్ సర్కార్‌పై క్యాట్ ఆగ్రహం



న్యూఢిల్లీః ఏపీ ఐఆర్‌ఎస్ అధికారి కృష్ణకిషోర్ సస్పెన్షన్‌పై క్యాట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ అధికారి విషయంలో ప్రభుత్వం హద్దులు దాటిందని.. కేంద్రం ఆదేశించినా రిలీవ్ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. కృష్ణకిషోర్ రిలీవ్ అవుతానన్నా ఎందుకు చేయడంలేదని ప్రశ్నించింది. అలాగే కృష్ణ కిషోర్ సస్పెన్షన్‌లో నిబంధనలు పాటించలేదని.. ఆయనకు పెండింగ్‌లో ఉన్న జీతం వెంటనే చెల్లించాలని ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం కేంద్రం ఆదేశాలను ఎందుకు పట్టించుకోలేదని క్యాట్ సీరియస్‌గా స్పందించింది. దీనిపై వివరణ ఇవ్వాలని క్యాట్ ఆదేశించింది. 10 రోజుల క్రితం ఏపీఈడీబీ సీఈవో కృష్ణకిషోర్‌ను ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయన ఈడీబీ సీఈవోగా ఉన్న సమయంలో నిధుల దుర్వినియోగం సహా ప్రభుత్వ అనుమతి లేకుండా రూ.కోట్ల విలువైన ప్రకటనలు జారీ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై పరిశ్రమలు, మౌలిక వసతుల శాఖ నుంచి ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. తర్వాత కృష్ణ కిషోర్‌పై కేసు నమోదు చేయాలని సీఐడీ, ఏసీబీని ఆదేశించింది.. ఆరు నెలల్లోగా విచారణ పూర్తి చేయాలని సూచించింది. విచారణ పూర్తయ్యేవరకు అమరావతి విడిచి వెళ్లకూడదని కృష్ణ కిషోర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. అలాగే ఆయనపై సెక్షన్ 188,403, 409, 120 బీ కింద సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. దీంతో ఆయన క్యాట్‌ను ఆశ్రయించగా సస్పెన్షన్ ఉత్తర్వులపై ఈ నెల 24 వరకు స్టే విధించింది. తాజాగా మరోసారి కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కృష్ణ కిషోర్ టీడీపీ ప్రభుత్వం హయాంలో ఏపీ ఆర్థిక అభివృద్ధి మండలి సీఈవోగా పని చేశారు. ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ)కు సీఎం చైర్మన్‌గా వ్యవహరిస్తారు. మూడేళ్ల పదవీ కాలానికి గతంలో చంద్రబాబు ఆయన్ను ఆర్థిక అభివృద్ధి మండలి సీఈవోగా నియమించారు. 1990 బ్యాచ్‌కు చెందిన కృష్ణ కిశోర్.. అంతకు ముందు పౌర విమానయాన శాఖ మంత్రి అశోక గజపతి రాజు వద్ద సెక్రటరీగా పని చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com